ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
5
శనివారం 10 ఆగస్టు 2024



# ఆరు రోజుల్లో.. అన్న క్యాంటీన్లు

- పేదల ఆకలి తీర్చేందుకు సిద్ధమవుతున్నాయి
- పురపాలక సంఘాల ఆధ్వర్యంలో శరవేగంగా పనులు
- వైసీపీ పాడుపెట్టగా.. కూటమి ప్రభుత్వం పునరుద్ధరణ
- తుది దశలో పనులు.. 15న ప్రారంభించేందుకు ఏర్పాట్లు
- పేదల ఆహార భద్రతకు కట్టుబడిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో తొలి విడతలో 26 క్యాంటీన్ల పునరుద్ధరణ


పిడుగురాళ్లలో సిద్ధమవుతున్న అన్న క్యాంటీన్

**ఆకలితో ఎవరూ ఉండకూడదు.. తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం పేదలకు అందుబాటులో ఉండాలి.. అనే సదాశయంతో గత టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసింది. అయితే పేదల కడుపు నింపిన అన్న క్యాంటీన్లను 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాడుపెట్టింది. ఎన్ని విమర్శలు వచ్చినా జగన్ ప్రభుత్వం అన్న క్యాంటీన్లపై స్పందించలేదు. వైసీపీ ప్రభుత్వం పేదల కడుపు కొట్టగా నేటి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై దృష్టి సారించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అన్న క్యాంటీన్లను ప్రారంభించాలని నిర్ణయించింది. ఆ దిశగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో తొలివిడతలో ఎంపిక చేసిన అన్న క్యాంటీన్ల ప్రారంభానికి అధికారులు శరవేగంగా పనులు చేపట్టారు. తుది దశకు ఆయా పనులు చేరగా ఇక ఆరు రోజుల్లో అన్న క్యాంటీన్లు అందుబాటులోకి రానున్నాయి. మున్సిపాలిటీల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనులను ఇటీవల మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా పరిశీలించారు. అన్న క్యాంటీన్లు ఎప్పుడు అందుబాటులోకి వస్తాయా అని పేదలతో పాటు సామాన్యులు, దిన సరి కూలీలు ఎదురుచూస్తున్నారు.**

(గుంటూరు, నరసరావుపేట - ఆంధ్రజ్యోతి, బాపట్ల, తెనాలి, మాచర్ల, మారీసుపేట)

మరో ఆరు రోజుల్లో.. తక్కువ ధరకు నాణ్యమైన ఆహారంతో పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లు ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి. వైసీపీ ప్రభుత్వం పాడుబెట్టిన అన్న క్యాంటీన్ భవనాలను అధికారులు పునరుద్ధరించారు. అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభిస్తామని పేదలకు ఇచ్చిన ఎన్నికల హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. పేదలకు ఆహార భద్రత కల్పించేందుకు అన్న క్యాంటీన్‌లు సిద్ధమయ్యాయి. గతంలో ఎలా ఉన్నాయో అలానే క్యాంటీన్ భవనాలను పునరుద్ధరించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న 26 క్యాంటీన్ల పునరుద్ధరణ పనులను మున్సిపాల్టీలు చేపట్టాయి. గడిచిన నెలరోజులుగా నిర్వహిస్తున్న మరమ్మతు పనులు తుది దశకు చేరుకున్నాయి. కొన్ని చోట్ల పనులు పూర్తై భవనాలు కొత్త కళను సంతరించుకున్నాయి. విద్యుత్ సరఫరా, కొత్త పరికరాలు, సాఫ్ట్‌వేర్ సమీకరణ వంటి మౌలిక సదుపాయాల పనులు వేగంగా జరుగుతున్నాయి. రెండు మూడు రోజుల్లో అన్న క్యాంటీన్లన్నీ కొత్త శోభగులతో సిద్ధం కానున్నాయి. అన్న క్యాంటీన్‌ల పునరుద్ధరణ పనులను పేదలు వచ్చి ఆశక్తిగా పరిశీలిస్తున్నారు. 15న ప్రారంభానికి సిద్ధమవుతుండంటంతో పేదలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ తమ ఆకిలి తీర్చేందుకు క్యాంటీన్‌లు ప్రాంభించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని పేదలు అయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. క్యాంటీన్ల ద్వారా ఒక్కొక్క చోట ఐదు వందల మందికి అల్పాహారం, భోజనం అందించే దిశగా ఏర్పాట్లు జరగుతున్నాయి. అల్పాహారం ఇడ్లీ, పూరి, ఉప్మా ఇలా రోజుకొక రకం అందించేలా చర్యలు తీసుకుంటున్నారు. భోజనంలో ఒక కూర, సాంబారు, పెరుగు, రైస్ వడ్డించనున్నారు.

**● నాడు ఆకలి తీర్చిన అన్న క్యాంటీన్లు**

ఉమ్మడి గుంటూరు జిల్లాలో వేలాది మంది పట్టణ పేదల ఆకలి తీర్చేందుకు టీడీపీ ప్రభుత్వం 2018 జూలై 11న అన్న క్యాంటీన్లను ప్రారంభించింది. జిల్లాలోని 13 నగర, పుర పాలక సంఘాల్లో మొ త్తం 29 అన్న క్యాంటీ న్లను ఏర్పాటు చేసింది. వీటి ద్వారా ప్రతి రోజూ వేలాది మంది పట్టణ పేదలకు 5 రూపాయ లకే టిఫిన్, భోజనం లభించేది. కేవలం 15 రూపాయలతో ఒక పేద వాడికి రోజు గడిచి పోయేది. నగర, పట్టణ ప్రాంతాల్లో ఉండే అభా గ్యులు హాయిగా కడుపు నింపుకునేవారు. భిక్షాటకులకు అన్న క్యాంటీన్ ఒక వరంలా మారాయి. ఆకలితో పస్తులుం డాల్సిన బాధ వారికి తప్పింది. గ్రామీణ ప్రాం తాల నుంచి పట్టణ ప్రాంతాలకు వచ్చే దిన కూలీలు, రైతులు, చిరు వ్యాపారులు, విద్యార్థులకు కూడా అన్న క్యాంటీన్లు ఆకలి తీర్చేవి. అలాంటి అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసింది. అయినా టీడీపీ శ్రేణులు వీలైన ప్రతి చోటా తమసొంత డబ్బులు ఖర్చు చేసి అన్నా క్యాంటీన్లను నిర్వహించారు. దానికి కొనసాగింపుగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు నెలల్లో అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదల ఆకలితీర్చేందుకు పూనుకుంది.

తెనాలిలో మున్సిపల్ కార్యాలయం ఎదుట, ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు, జిల్లా ప్రభుత్వ వైద్యశాల రోడ్డులో అన్నక్యాంటీన్ల పనులను మున్సిపల్ అధికారులు పూర్తి చేస్తున్నారు.

బాపట్లలోని సూర్యలంకరోడ్డులో పాతకోర్టు భవనం పక్కనే 2018లో అప్పటి ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ రూ.36లక్షల వెచ్చించి అన్నక్యాంటిన్ భవనాన్ని నిర్మించగా వైసీపీ ప్రభుత్వంలో శిథిలావస్థకు చేరింది. దీనిని రూ.10 లక్షలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అధునాతన హంగులతో రూపుదిద్దుకున్న అన్నక్యాంటిన్‌ను ఈ నెల 15న ప్రారంభించేందుకు సిద్ధం చేశారు.

గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో 8 అన్న క్యాంటీన్లను ప్రారంభించనున్నారు. నగరంలోని వ్యవసాయ కార్యాలయం, అమరావతి రోడ్డులోని ఐడీ ఆస్పత్రి, జేకేసీ కళాశాల రోడ్డులోని టీడీసీ కార్యాలయం, మిర్చియార్డు, నల్లచెరువు వాటర్ ట్యాంకు, గుంటూరు బస్టాండు, మార్కెట్ సెంటర్లోని పల్నాడు బస్టాండ్ సెంటర్, పెదకూరపాడు రోడ్డులో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నారు. వీటిలో గుంటూరు బస్టాండు, పల్నాడు బస్టాండు వద్ద ఏర్పాటు చేస్తున్న అన్న క్యాంటీన్ల పనులు దాదాపుగా పూర్తయ్యాయి. మంగళగిరి పాత బస్టాండు, తాడేపల్లి, ఉండవల్లిలోని సీఎం ఇంటి వద్ద, రాష్ట్ర సచివాలయం వద్ద కూడా అన్న క్యాంటీన్లు పునఃప్రారంభానికి సిద్ధమయ్యాయి. మిగిలిన క్యాంటీన్లను సెప్టెంబరు 21 లోగా ప్రారంభిస్తామని ప్రభుత్వం చెబుతోంది.


చిలకలూరిపేటలో అన్న క్యాంటీన్‌ను పరిశీలిస్తున్న మంత్రి పీ నారాయణ, ఎమ్మెల్యే పుల్లారావు (పాత చిత్రం)



నరసరావుపేటలోని స్టేడియం వద్ద అన్న క్యాంటీన్



# గుండెపోటుకు చెక్

- హార్ట్‌స్ట్రోక్ మరణాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి
- హార్ట్ కేర్ హబ్‌గా గుంటూరు జీజీహెచ్ ఎంపిక
- సామాన్యుల కోసం రాష్ట్ర ప్రభుత్వం హార్ట్ కేర్ సర్వీసులు
- సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఖరీదైన టెనెక్ట్ ప్లీస్ ఇంజక్షన్లు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 15 స్పోక్స్ సెంటర్ల ఏర్పాటుకు అనుమతి


**గుండెపోటు.. ఎప్పుడు ఎలా ఎవరికి వస్తుందో తెలియదు. సకాలంలో చికిత్స చేయించుకోలేక ఎందరో మరణిస్తుంటారు. ఖరీదైన ఈ వైద్యం సామాన్యులకు అందుబాటులో లేదు. పైగా గుండెపోటు మరణాలు అధికమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో గుండెపోటు మరణాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. గుండెపోటు వచ్చిన వారికి మొదటి గంట చాలా కీలకం. ఆ సమయంలో ప్రాథమిక చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చు. అందుకు చాలా ఖర్చు అవుతుంది. ఆ ఖర్చును భరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నడుంకట్టింది.**

గుంటూరు సిటీ, ఆగస్టు 9: గుండెపోటు వచ్చిన వారి ప్రాణాలు కాపాడే అతి ఖరీదైన ఇంజక్షన్ సామాన్యులకు అందుబాటులో తెచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు అనుమతి ఇచ్చారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు ఎక్కువగా ఉన్న ఉమ్మడి గుంటూరు జిల్లాను హార్ట్ కేర్ పైలెట్ ప్రాజెక్టుకు ఎంపిక చేశారు. అందులో భాగంగా జీజీహెచ్‌ను హార్ట్ కేర్ హబ్‌గా మార్చనున్నారు. గుండెపోటు సంభవించిన తొలి గంటను గోల్డెన్ అవర్ అని వైద్యులు చెబుతారు. ఆ తొలి గంటలో చేసే ప్రాథమిక వైద్యం రోగికి ప్రాణం పోస్తుంది. ప్రస్తుతం గుండెపోటు వచ్చిన వారికి టెనెక్ట్ ప్లీస్ అనే ఇంజెక్షన్ ఇస్తున్నారు. ఈ ఇంజెక్షన్‌కు గడ్డ కట్టిన రక్తాన్ని కరిగించే శక్తి ఉం టుంది. దీని విలువ సుమారు రూ.25 వేల నుంచి రూ.40 వేల వరకు ఉంటుంది. చాలా సందర్భాల్లో ఆ ఖర్చు భరించలేక సామాన్యులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఆ పరిస్థితిని నివారించేందుకు ప్రభుత్వం టెనెక్ట్ ప్లీస్ ఇంజెక్షన్‌ను సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని నిర్ణయించింది. స్పోక్స్ సెంటర్లలో టెనెక్ట్ ప్లీస్ ఇంజక్షన్ ఉచితంగా ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 15 స్పోక్స్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. గ్రామీణ ప్రాంతాలకు అందుబాటులో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో గుండె పోటు వచ్చిన వారికి ఆయువు పోసే ఇంజెక్షన్‌ను అందుబాటులో ఉంచనున్నారు. ఆయా సామాజిక ఆరోగ్య కేంద్రాలను గుండె పోటు బాధితులు ఉండేందుకు తగ్గట్లుగా తీర్చిదిద్దనున్నారు. అక్కడ ప్రాథమిక చికిత్సలో భాగంగా రోగికి టెనెక్ట్ ప్లీస్ ఇం జెక్షన్ ఇచ్చి పరిస్థితి స్టేబుల్ చేసిన తర్వాత జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తారు. ఆయా స్పోక్స్ సెంటర్ల నుంచి వచ్చే కేసులను అత్యంత ఎమర్జెన్సీగా భావించి వారికి అవసరమైన ఏంజియో గ్రామ్, స్టెంట్ ప్రక్రియను ప్రారంభిస్తారు.

## గుంటూరే కీలకం

ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలు ప్రకారం గుంటూరు, నెల్లూరు, వైజాగ్, కడప జిల్లాల్లో మాత్రమే గుండెపోటు మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. గుంటూరు జిల్లాలో అసంక్రమిత వ్యాధుల్లో ఎక్కువ శాతం మరణాలు గుండెపోటు వల్లే జరుగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక చెబుతోంది. ఈ జిల్లాలో 49 సంవత్సరాల వయస్సు లోపు ఎక్కువ మంది గుండె జబ్బుల బారిన పడుతున్నారు. 60 సంవత్సరాల వయస్సు తర్వాత మొత్తం గుండె జబ్బుల కేసుల్లో 21 నుంచి 25 శాతం మాత్రమే ఉంటున్నాయి. జిల్లాలో సంభవిస్తున్న మరణాల్లో 31 శాతం గుండె పోటు వల్లే ఉంటున్నాయి. వారిలో 75 శాతం మంది పేద, మధ్యతరగతి వర్గాలు ఎక్కువ గా ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఆయా వర్గాలకు టెనెక్ట్ ప్లీస్ ఇంజెక్షన్ అందుబాటు లోకి రావడం వల్ల మధ్యంతర మరణాలు నివారించవచ్చునని కూటమి ప్రభుత్వం ఖర్చుతో కూడిన వైద్యానికి శ్రీకారం చుట్టింది. గుండె పోటుకు గురై మరణించే వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలోనే కార్డియాలజీ, కార్డియో వాస్క్యులర్ సేవలను మరింతగా విస్తృతం చేసి, ప్రజలకు చేరువ చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు స్పష్టం అవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఏఎన్ఎంలు, ఫ్యామిలీ డాక్టర్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ వ్యవస్థను వినియోగించి గుండెపోటు లక్షణాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తారు. గుండెపోటుకు గురైన వ్యక్తిని గుర్తించి 108 అంబులెన్స్ ద్వారా సమీపంలోని స్పోక్స్ సెంటర్‌కు తరలిస్తారు. అవసరమైన సిబ్బందిని కూడా నియమించే అవకాశం ఉంది.



## గుంటూరు జిల్లాకు 95 ఆర్టీసీ కొత్త బస్సులు

- కూటమి ప్రభుత్వం రాకతో కొత్తగా ప్రతిపాదనలు
- త్వరలోనే అందుబాటులోకి..

7లో..



## జిల్లాలో 29 మంది ఎస్ఐల బదిలీ

నరసరావుపేట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో భారీగా ఎస్ఐల బదిలీలు జరిగాయి. 29 మందికి పోస్టింగ్‌లు ఇస్తూ ఎస్పీ శ్రీనివాసరావు గురువారం రాత్రి ఉత్తర్వులు విడుదల చేశారు. ఆరుగురు ఎస్ఐలను ఇతర జిల్లాల నుంచి జిల్లాకు కేటాయించారు. వీరిలో సీహెచ్ కిషోర్ నరసరావుపేట రూరల్, పీ వంశీకృష్ణనరసరావుపేట ఒకటో పట్టణం, కే బాబు, కే శ్రీనివాసరావులు దిశ స్టేషన్, ఏ రఘుపతి డీసీఆర్‌బీ, బీ బాలు పెదకూరపాడు స్టేషన్లకు పోస్టింగ్‌లు దక్కాయి.

| పేరు | ప్రస్తుతం | బదిలీ |
| --- | --- | --- |
| డీ శివనాగరాజు | దాచేపల్లి | పిడుగురాళ్ల |
| ఎస్ సుందర్‌రాజన్ | గురజాల | ముప్పాళ్ళ |
| పీ హజరత్తయ్య | ముప్పాళ్ల | డీఎస్‌బీ |
| ఎం రోశయ్య | నరసరావుపేట రూరల్ | సీసీఎస్ |
| జీ సంధ్యరాణి | దాచేపల్లి | మాచర్ల పట్టణం |
| బీ కృష్ణారావు | వినుకొండ | ఐనవోలు |
| ఎం లక్ష్మీరెడ్డి | ఐనవోలు | జిల్లా పోలీసు కార్యాలయం |
| జీ అనీల్‌కుమార్ | డీఎస్‌బీ | చిలకలూరిపేట రూరల్ |
| జీ రవికృష్ణ | చిలకలూరిపేట రూరల్ | డీఎస్‌బీ |
| ఎం సత్యనారాయణ | సత్తెనపల్లి పట్టణం | వినుకొండ |
| కే స్వర్ణలత | వినుకొండ | దిశ పీఎస్ |
| కే సతీష్ | నరసరావుపేట టూటౌన్ | మాచవరం |
| షేక్ అమీనుద్దీన్ | మాచవరం | అమరావతి |
| ఎం మోహన్ | సీసీఎస్ | పిడుగురాళ్ల |
| పీ రబ్బానీ | సీసీఎస్ | శావల్యాపురం |
| సీహెచ్ సురేష్ | శావల్యాపురం | నకరికల్లు |
| కే నాగేశ్వరరావు | నకరికల్లు | వెల్దుర్తి |
| సీహెచ్ మణికృష్ణ | నరసరావుపేట వన్ టౌన్ | డీఎస్‌బీ |
| జీ పుల్లారావు | చిలకలూరిపేట టౌన్ | నాదెండ్ల |
| బలరాంరెడ్డి | నాదెండ్ల | సీసీఎస్ |
| వీ బాలకృష్ణ | చిలకలూరిపేట రూరల్ | యడ్లపాడు |
| రాజీవ్ శామ్యూల్‌కుమార్ | యడ్లపాడు | సత్తెనపల్లి టౌన్ |
| సీహెచ్ వెంకటేశ్వర్లు | పెదకూరపాడు | దిశ స్టేషన్ |

# జెండా ఆవిష్కరణపై స్పష్టత

- గుంటూరులో లోకేశ్, పల్నాడులో మనోహర్, బాపట్లలో రవిలకు అవకాశం

**జిల్లాలకు మంత్రులను కేటాయించిన ప్రభుత్వం**



గుంటూరు సిటీ/ నరసరావుపేట, బాపట్ల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సమీపిస్తోంది. జిల్లా కేంద్రాల్లో ఏర్పాట్లపై అధికారులు ఇప్పటికే దృష్టి సారించారు. వేడుకల ఏర్పాట్లపై యంత్రాంగం సమీక్షిస్తోంది. స్వాతంత్ర్య వేడుకల్లో ఇన్‌చార్జి మంత్రి పాల్గొనడం ఆనవాయితీగా వస్తోంది. అయితే కూటమి ప్రభుత్వం ఇన్‌చార్జి మంత్రుల నియామకం చేయలేదు. దీంతో జెండా ఆవిష్కరణ చేసే మంత్రులపై సందిగ్ధత నెలకొంది. ఈ పరిస్థితుల్లో జెండా ఆవిష్కరణలో పాల్గొనే అమాత్యుల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ఆగస్టు 15న జిల్లాల్లో జెండా వందనం చేసే మంత్రుల జాబితా శుక్రవారం ఖరారైంది. గుంటూరు జిల్లాలో మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్, పల్నాడు జిల్లాలో ఆహార, పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్, బాపట్ల జిల్లా లో ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ జెండా వందనం చేయను న్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి హోదాలో నాదెండ్ల మనోహర్ గతంలో జాతీయ జెండాను ఆవిష్కరించగా నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్ మంత్రుల హోదాలో జెండా వందన కార్యక్రమాల్లో పాల్గొనడం ఇదే మొదటిసారి. నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో నిర్వహించే స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి మనోహర్ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.

**గుంటూరుదే ఆ ఘనత**

రాజకీయ చైతన్యానికి మారుపేరైన గుంటూరు జిల్లా కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన వారిలో రాజకీయ ఉద్దండులు ఉన్నారు. ఇక్కడ జాతీయ జెండాను ఆవిష్కరించిన వారు తర్వాత కాలంలో ముఖ్యమంత్రులు కూడా అయ్యారు. ఇది గుంటూరుకు ఓ ప్రత్యేక ఘనతగా కొనసాగింది. కాసు బ్రహ్మానందరెడ్డి, భవనం వెంకట్రామిరెడ్డి, కొణిజేటి రోశయ్య అప్పట్లో జిల్లా మంత్రుల హోదాలో గుంటూరులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆ తర్వాత కాలంలో వారు ముఖ్యమంత్రులుగా రాష్ట్ర రాజధానిలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన గుంటూరు జిల్లా కేంద్రంలో మంత్రి లోకేశ్‌కు ఈసారి జాతీయ జెండా ఆవిష్కరించే అవకాశం దక్కింది.

# రేంజిలో మరికొందరు సీఐల బదిలీ

**సత్తెనపల్లి పోస్టింగ్‌పై కూటమి శ్రేణుల గగ్గోలు ● ఆ సీఐ మా కొద్దంటూ స్థానిక నేతలకు వినతులు**

గుంటూరు, ఆగస్టు 9: గుంటూరు రేంజ్ పరిధిలో మరికొందరు సీఐలను బదిలీ చేస్తూ ఐజీ సర్వ శ్రేష త్రిపాఠి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గడిచిన కొద్దిరోజులుగా బదిలీల ప్రక్రియ కొనసాగు తున్న విషయం విధితమే. తాజాగా బదిలీ అయిన వారిలో ప్రకాశం జిల్లా పామూరు సీఐ ఎం రామానాయక్‌ను వట్టిచెరుకూరుకు, సీఐడీలో ఉన్న ఎన్ కిశోర్‌బాబును గూడూరు రూరల్‌కు, మద్ది శ్రీనివాసరావును నెల్లూరు త్రీ టౌన్‌కు బదిలీ చేశారు. వెంకటగిరిలో విధులు నిర్వహిస్తున్న ఎన్ సంగమేశ్వరరావును నాయుడుపేట రూరల్‌కు, ప్రకాశం జిల్లా ఎస్సీ, ఎస్టీ సెల్ విభాగంలో ఉన్న ఏ వెంకటరమణను వెంకటగిరికి, ఏసీబీలో ఉన్న జీఎల్ శ్రీనివాసరావును మార్టూరుకు, వీఆర్‌లో ఉన్న వైవీ రమణయ్యను ఇంకొల్లుకు, వై పాండు రంగారావును ఒంగోలు ట్రాఫిక్‌కి, బీ హరికృష్ణను బాపట్ల రూరల్‌కు, నెల్లూరు సీసీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న కామరాజు గడ్డ సాంబశివరావును నెల్లూరు ఆరో టౌన్ సీఐగా బదిలీ అయ్యారు.

**సత్తెనపల్లి టౌన్ సీఐ పోస్టింగ్ వివాదాస్పదం**

ఇటీవల సీఐల నియామకం వివాదాస్పదమవుతున్న తరుణంలో తాజాగా సత్తెనపల్లిలోనూ మరో సీఐ వ్యవహారం తెరపైకి వచ్చింది. సత్తెనపల్లి టౌన్ సీఐగా సీహెచ్ సీతారామయ్య నియామకానికి మార్గం సుగమమైనట్లు కూటమి పార్టీ శ్రేణుల దృష్టికి వచ్చింది. దీంతో ఆ సీఐ తమకు వద్దంటూ టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు స్థానిక నేతల దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం. గతంలో గుంటూరు నగరంతోపాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలో పనిచేసిన సమయంలో పలు ఆరోపణలతో ఆయన సస్పెన్షన్ అయ్యారని వారు నేతల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. వైసీపీ నాయకులతో సన్నిహిత సంబంధాలు కొనసాగించారని, వివాదాస్పద సీఐగా పేరున్న ఆయనకు పోస్టింగ్ ఇస్తే పార్టీకి, ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వస్తుందని నేతలు వాపోతున్నారు. అయితే ఆ సీఐ వల్ల ఇబ్బంది రాకుండా చూసుకుంటానని నేతలు హామీ ఇచ్చినా కార్యకర్తలు ససేమిరా అంటున్నారు. సత్తెనపల్లిలో ఆయనకు పోస్టింగ్ ఇవ్వాలని గత ఎన్నికల్లో గుంటూరు పశ్చిమలో వైసీపీ అభ్యర్థి తరఫున ప్రచారం చేసిన ఓ నాయకుడు ఒత్తిడి చేస్తుండటం మరింత వివాదాస్పదమైంది. ఈ విషయం స్థానిక నేతలకు తలనొప్పిగా మారే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాలు వాపోతున్నాయి. మరో వైపు ఈ వ్యవహారంపై టీడీపీ శ్రేణులు అధిష్టానానికి కూడా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆ సీఐ వ్యవహారంపై అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

## శాఖాంబరిదేవిగా అలంకరణ

శ్రావణమాసాన్ని పురస్కరించుకొని తొలి శుక్ర వారం రోజున పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారిని శాఖాంబరిదేవిగా అలంకరించారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గంగమ్మతల్లి దేవాలయం, నాగులగుడి దేవాలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. - పిడుగురాళ్ల



శ్రద్ధాంజలి



మా అందరికీ ఆత్మీయత, అనురాగాలను పంచి, మా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి, మాకు ఆదర్శమూర్తిగా నిలిచిన మీరు మా నుండి భౌతికంగా దూరమవడం మాకు తీరనిలోటు.
మీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో ... అంజలి ఘటిస్తున్నాము.

కీ॥శే॥ కంకణంపాటి వీరయ్య గారు
దేచవరం గ్రామం, నకరికల్లు మండలం
మరణం : 27-07-2024

భార్య : కంకణంపాటి కోటేశ్వరమ్మ
కుమారుడు - కోడలు : హరికృష్ణ - నాగలక్ష్మి (లేటు)
కుమార్తెలు - అల్లుళ్ళు :
అంజలి - గంగవరపు శ్రీనివాసరావు
నాగలక్ష్మి - మైనేడి కృష్ణారావు
శ్రీదేవి - పానుగోటి చంద్రశేఖర్

మనుమలు : విష్ణువర్ధన్, వెంకటేశ్వర్లు, మోహిత్, నివాస్ కార్తికేయ, ఈశ్వక్ మణికంఠ, గియాన్ష్
మనుమరాండ్రు : ప్రఫుల్లాచౌదరి, లక్ష్మీతేజస్విని, గీతికాచౌదరి, మోక్షిత

పెద్దకర్మ : ది. 10-08-2024 దేచవరం గ్రామంలోని మా స్వగృహం నందు జరుపబడును. కావున తెలియపరచటమైనది.

**మహిళలను సాంకేతిక విద్యలో ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన 'ప్రగతి స్కాలర్‌షిప్ స్కీమ్' నోటిఫికేషన్ వెలువడింది. 'ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ)' ఏటా దీనిని ఆఫర్ చేస్తోంది. ఈ స్కీమ్ ద్వారా డిప్లొమా, డిగ్రీ కేటగిరీల్లో అర్హులైన అమ్మాయిలకు ఆర్థిక సహకారం అందిస్తారు. ఒక కుటుంబం నుంచి ఇద్దరు అమ్మాయిలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. కుటుంబ వార్షికాదాయం రూ.8 లక్షలకు మించకూడదు. అకడమిక్ మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు.**



# ఏఐసీటీఈ ప్రగతి స్కాలర్‌షిప్ స్కీమ్

### తెలుగు రాష్ట్రాల్లో స్కాలర్‌షిప్‌లు

- డిప్లొమా, డిగ్రీ కేటగిరీల్లో ఒక్కోదానికి 5,000 చొప్పున దేశవ్యాప్తంగా మొత్తం 10,000 స్కాలర్‌షిప్‌లు అందుబాటులో ఉన్నాయి. వీటికి అదనంగా నిర్దేశిత కేంద్ర పాలిత ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి దరఖాస్తు చేసుకొన్న విద్యార్థినులందరికీ స్కాలర్‌షిప్ సౌకర్యం కల్పిస్తారు.
- డిప్లొమా కేటగిరీలో ఆంధ్రప్రదేశ్‌కు 318, తెలంగాణకు 206 స్కాలర్‌షిప్‌లు కేటాయించారు.
- డిగ్రీ కేటగిరీలో ఆంధ్రప్రదేశ్‌కు 566, తెలంగాణకు 424 స్కాలర్‌షిప్‌లు ప్రత్యేకించారు.

### అర్హత వివరాలు

- డిప్లొమా కేటగిరీకి అప్లయ్ చేసుకోవాలంటే గుర్తింపు పొందిన పాఠశాల నుంచి పదోతరగతి/తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఈ విద్యా సంవత్సరానికి టెక్నికల్ డిప్లొమా లెవెల్ కోర్సులో ప్రవేశం పొంది ఉండాలి. లేటరల్ ఎంట్రీ ద్వారా డిప్లొమా ద్వితీయ సంవత్సరంలో చేరినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- డిగ్రీ కేటగిరీకి దరఖాస్తు చేసుకోవాలంటే గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఇంటర్/పన్నెండోతరగతి/తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఏదేని టెక్నికల్ డిగ్రీ కోర్సులో ప్రవేశం పొంది ఉండాలి. లేటరల్ ఎంట్రీ ద్వారా రెండో సంవత్సరంలో ప్రవేశం పొందినవారు కూడా అర్హులే.
- పదోతరగతి/ఇంటర్ పూర్తిచేసిన రెండేళ్లలోపు ఏఐసీటీఈ గుర్తింపు పొందిన సంస్థలో డిప్లొమా/డిగ్రీ ప్రవేశం పొంది ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇతర మెరిట్ స్కాలర్‌షిప్స్ పొందుతున్నవారు, పీఎంఎస్ఎస్ఎస్ స్కీం కింద చదువుకుంటున్నవారు, నాన్ టెక్నికల్ కోర్సుల్లో చేరినవారు, డ్యూయెల్ డిగ్రీ/పీజీ కోర్సుల్లో ప్రవేశం పొందినవారు, ఇతరత్రా స్టయిపెండ్/ఆదాయం పొందుతున్నవారు దరఖాస్తుకు అనర్హులు.

### స్కాలర్‌షిప్

- టెక్నికల్ డిప్లొమా రెగ్యులర్ కోర్సులో చేరినవారికి మూడేళ్లు, లేటరల్ ఎంట్రీ అభ్యర్థులకు రెండేళ్లు; టెక్నికల్ డిగ్రీ రెగ్యులర్ కోర్సులో చేరినవారికి నాలుగేళ్లు, లేటరల్ ఎంట్రీ అభ్యర్థులకు మూడేళ్లపాటు స్కాలర్‌షిప్ అందిస్తారు. కాలేజ్ ఫీజు, కంప్యూటర్ కొనుగోలు, సాఫ్ట్‌వేర్, స్టేషనరీ, బుక్స్, ఎక్విప్‌మెంట్ తదితరాల నిమిత్తం ఏడాదికి రూ.50,000లు ఇస్తారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్(డీబీటీ) విధానంలో నేరుగా అమ్మాయి బ్యాంక్ ఖాతాకు ఈ మొత్తాన్ని జమ చేస్తారు.

### ముఖ్య సమాచారం

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** అక్టోబరు 31
- **దరఖాస్తుకు జతచేయాల్సిన పత్రాలు:** పదోతరగతి/ఇంటర్ సర్టిఫికెట్లు, మార్కుల పత్రాలు; ఆదాయ ధ్రువీకరణ పత్రం; సంబంధిత కోర్సులో అడ్మిషన్ పొందిన లెటర్; ట్యూషన్ ఫీజు రిసీట్; ఆధార్ లింక్‌తో ఉన్న బ్యాంక్ ఖాతా నంబర్; ఐఎఫ్ఎస్‌సీ కోడ్; కుల ధ్రువీకరణ పత్రం; ఆధార్ కార్డ్; అభ్యర్థి ఫొటో
- **ఇన్‌స్టిట్యూట్ వెరిఫికేషన్‌కు చివరి తేదీ:** నవంబరు 15
- **డీఎన్‌ఓ/ఎస్ఎన్‌ఓ/ఎంఎన్‌ఓ వెరిఫికేషన్‌కు చివరి తేదీ:** నవంబరు 30
- **వెబ్‌సైట్:** scholarships.gov.in

దిక్సూచి DIKSUCHI

# జేఎన్‌టీయూ హెచ్‌లో స్పాట్ అడ్మిషన్స్



హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జేఎన్‌టీయూ)కి చెందిన డైరెక్టరేట్ ఆఫ్ యూనివర్సిటీ ఫారిన్ రిలేషన్స్(డీయూఎఫ్ఆర్)- డిగ్రీ ప్రోగ్రామ్‌లలో విదేశీ కోటా కింద మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తోంది. ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్‌డ్ పద్ధతిలో సీట్లు అలాట్ చేస్తారు. ఎఫ్ఎన్/పీఐఓ/సీఐడబ్ల్యూజీ/ఎన్ఆర్ఐ కేటగిరీల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. ఆసక్తిగలవారు ఒరిజినల్ సర్టిఫికెట్లు, నిర్దేశిత ఫీజులతో క్యాంపస్‌కు హాజరు కావాలి.

**నాలుగేళ్ల బీటెక్ విభాగాలు-సీట్లు**

- సీఎస్ఈ-ఏఐఎంఎల్ 6, సీఎస్ఈ-సైబర్ సెక్యూరిటీ 5, ఈసీఈ 4, ఈఈఈ 6, మెకానికల్ 6, సివిల్ 6, కెమికల్ 6, మెటలర్జీ 8, బయోటెక్నాలజీ 6, జియో ఇన్ఫర్మాటిక్స్ 8 సీట్లు చొప్పున మొత్తం 61 సీట్లు ఉన్నాయి.

**అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ విభాగాలు-సీట్లు**

- సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ, మెకానికల్, సివిల్ విభాగాల్లో ఒక్కోదానిలో 5 సీట్లు చొప్పున మొత్తం 25 సీట్లు ఉన్నాయి.

**మూడేళ్ల మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్-సీట్లు**

- బీబీఏ ప్రోగ్రామ్‌లో 6 సీట్లు ఉన్నాయి.
- **స్పాట్ అడ్మిషన్స్:** ఆగస్టు 12 నుంచి
- **వేదిక:** డైరెక్టరేట్ ఆఫ్ యూనివర్సిటీ ఫారిన్ రిలేషన్స్, జేఎన్‌టీయూహెచ్, కూకట్‌పల్లి, హైదరాబాద్
- **వెబ్‌సైట్:** www.jntuh.ac.in

# ఫిల్మ్ డైరెక్షన్‌లో ఆన్‌లైన్ కోర్సు

**పుణెలోని ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌టీఐఐ) ఆధ్వర్యంలోని సెంటర్ ఫర్ ఓపెన్ లెర్నింగ్(సీఎఫ్ఓఎల్)- 'ఫండమెంటల్స్ ఆఫ్ ఫిల్మ్ డైరెక్షన్' కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. మొత్తం 33 సీట్లు ఉన్నాయి.**

**కోర్సు వివరాలు:** కోర్సు వ్యవధి అయిదు రోజులు. ఆగస్టు 26 నుంచి కోర్సు ప్రారంభమౌతుంది. ప్రతి రోజూ ఉదయం పదిన్నర నుంచి మధ్యాహ్నం పన్నెండున్నర వరకు, మరల మధ్యాహ్నం రెండున్నర నుంచి సాయంత్రం నాలుగున్నర వరకు సెషన్స్ ఉంటాయి. ఆంగ్ల మాధ్యమంలో తరగతులు నిర్వహించినప్పటికీ హిందీ మాధ్యమంలోనూ వివరణ ఇస్తారు. ఈ కోర్సులో సినిమా, లాంగ్వేజ్ ఆఫ్ సినిమా, స్పేస్ అండ్ టైమ్ ఆఫ్ సినిమా, ఫిల్మ్ ఫోరం, ఫిల్మ్ ఇమేజ్, ఫిల్మ్ సౌండ్, ఎలిమెంట్స్ ఆఫ్ స్టోరీ, స్క్రీన్‌ప్లే, వర్కింగ్ విత్ యాక్టర్స్, రోల్ ఆఫ్ ఫిల్మ్ డైరెక్టర్ తదితర అంశాలు వివరిస్తారు.

**అర్హత:** పదోతరగతి/పన్నెండో తరగతి ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థుల వయసు 2024 ఆగస్టు 1 నాటికి 18 ఏళ్లు నిండి ఉండాలి. అభ్యర్థులు కనీసం 4 జీబీ ర్యామ్ గల డెస్క్‌టాప్/ల్యాప్‌టాప్, విండోస్ 7/8/10 ఆపరేటింగ్ సిస్టమ్, ఆడియో-వీడియో సాఫ్ట్‌వేర్, హెడ్‌ఫోన్/ఇయర్‌ఫోన్, హెచ్‌డీ వెబ్ క్యామ్, రోజుకి కనీసం 5 జీబీ ఇంటర్నెట్ ప్యాక్, లేటెస్ట్ వెబ్ బ్రౌజర్ ఏర్పాటు చేసుకోవాలి.

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 12
- **వెబ్‌సైట్:** ftii.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/GABEQtfలో చదవండి.

నవ్య | చిత్రజ్యోతి



# మురారి చూస్తూ మూడుముళ్లు

అభిమాన హీరో సినిమా రిలీజ్ అవుతోందంటే క్షీరాభిషేకాలు, హారతులు, తీన్‌మార్ డప్పుల మోతలతో ఫ్యాన్స్ సందడి చేయడం తెలిసిందే. ఇప్పుడు మహేశ్‌బాబు అభిమానులు మరో అడుగు ముందుకేశారు. శుక్రవారం ఆయన నటించిన 'మురారి' చిత్రం రీ రిలీజ్ అయింది. ఈ సందర్భంగా కొందరు అభిమానులు థియేటర్లలో ప్రేక్షకులకు అక్షింతలు పంచగా, మరికొందరు థియేటర్లలోనే పెళ్లి చేసుకొన్నారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తెలుగు సినిమాల్లో పెళ్లి పాటల ప్రస్తావన తెస్తే అందులో 'మురారి' చిత్రంలోని 'అలనాటి రామచంద్రుడు' గీతం తప్పకుండా ఉంటుంది. అందుకేనేమో 'మురారి' సినిమా రీ రిలీజ్‌ను తమ పెళ్లికి వేదికగా చేసుకున్నారు మహేశ్‌బాబు అభిమానులు. 'అలనాటి రామచంద్రుడు' గీతం తెరపై ప్లే అవుతోన్న సమయంలో తన ప్రియురాలు మెడలో మూడు ముళ్లు వేశాడు ఓ యువకుడు. మరికొన్ని థియేటర్లలో అభిమానులు ప్రేక్షకులకు అక్షింతలు పంచారు. మహేశ్‌బాబు, సోనాలి బింద్రే పెళ్లి సీన్ రాగానే వాటిని తెరపైకి విసురుతూ వారంతా సందడి చేస్తున్న వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కృష్ణవంశీ దర్శకత్వం వహించిన 'మురారి' చిత్రం 2001లో విడుదలై ఘన విజయం అందుకొంది.

# షూటింగ్ షురూ



అభిమానులంతా ఎప్పుడెప్పుడు షూటింగ్ మొదలవుతుందా అని ఎదురుచూస్తున్న క్రేజీ ప్రాజెక్ట్స్‌లో డైరెక్టర్ ప్రశాంత్ నీల్, జూనియర్ ఎన్టీఆర్ సినిమా ఒకటి. 'ఎన్టీఆర్ నీల్ వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ సినిమాను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్, డైరెక్టర్ నీల్ కుటుంబ సభ్యులతో పాటు సలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకర్స్ మాట్లాడుతూ "ఈ సినిమాపై ఎన్ని అంచనాలు ఉన్నాయో తెలిసిందే. ఆ అంచనాలను మించి ఈ సినిమా ఉంటుంది. ఓ వైవిధ్యమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తుంది" చెప్పారు. పాన్ ఇండియా ప్రాజెక్టుగా తెరకెక్కనున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్న ఈ సినిమా 2026 జనవరి 9న విడుదల కానుంది.



# బచ్చన్ అలరిస్తాడు

'మిస్టర్ బచ్చన్' సినిమాతో కథానాయికగా తెలుగుతెరకు పరిచయమౌతున్నారు భాగ్యశ్రీ భోర్సే. ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్‌లో తన అందం, అభినయంతో కుర్రకారు మనసును దోచేసిన ఆమె.. ఈ నెల 15న సినిమా విడుదలవుతున్న సందర్భంగా మీడియాతో ముచ్చటించారు. "ఇందులో నేను పోషించిన పాత్ర పేరు జిక్కీ. సినిమాలో నా పాత్ర చాలా కీలకమైనది. దర్శకుడు హరీశ్ శంకర్ ఈ కథ చెప్పగానే నచ్చేసింది. నా పాత్రకు నేనే డబ్బింగ్ చెప్పాను. అంచనాలను మించేలా దర్శకుడు ఈ సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు. ఇది బాలీవుడ్ సినిమా రైడ్‌కు రీమేక్‌గా తెరకెక్కినా ఇందులో వినోదం, ప్రేమకథ అదనంగా ఉంటాయి. రవితేజ లాంటి అగ్ర నటుడితో కలిసి నటించడం చాలా మధురానుభూతి. మిక్కీ.జే. మేయర్ సంగీతం ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లింది. థియేటర్లో ప్రతి క్షణం ఎంజాయ్ చేసే సినిమా ఇది" అని చెప్పారు.



# సూర్యకు స్వల్ప గాయం

తమిళ హీరో సూర్య స్వల్పంగా గాయపడ్డారు. ఆయన తాజాగా నటిస్తున్న చిత్రం షూటింగ్‌లో ఈ ప్రమాదం జరిగింది. అభిమానులు ఆందోళన చెందడంతో సూర్య స్నేహితుడు, సహ నిర్మాత రాజశేఖర్ పాండ్యన్ తన ఎక్స్ ఖాతాలో ఓ ట్వీట్ చేశారు. 'ప్రియమైన అభిమానులారా.. ఇది కేవలం చిన్న గాయం మాత్రమే. దయచేసి ఎవరూ ఆందోళన చెందకండి. మీ అందరి ఆదరాభిమానాలు, ప్రేమ, ప్రార్థనలతో సూర్య బాగానే ఉన్నారు' అని పేర్కొన్నారు. కాగా, 'కంగువా' సినిమా తర్వాత కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో 'సూర్య44' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ కొత్త చిత్రం తెరకెక్కుతోంది. ఊటీలో రెండో షెడ్యూల్ షూటింగ్ జూలై 26 నుంచి శరవేగంగా సాగుతోంది. ఇందులో భాగంగా 'నవానగర్ ప్యాలెస్'లో జూనియర్ ఫైటర్లతో కలిసి పోరాట సన్నివేశాన్ని చిత్రీకరిస్తుండగా, సూర్య తలకు స్వల్ప గాయమైంది. ఆ వెంటనే ఆయన్ని సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్ళి చికిత్స అందించారు. ఈ ఘటన కారణంగా షూటింగ్ నిలిపివేశారు. చికిత్స అనంతరం సూర్య మళ్ళీ లొకేషన్‌కు వచ్చి షూటింగ్‌లో పాల్గొన్నారు.

చెన్నై, (ఆంధ్రజ్యోతి)

# కీలక షెడ్యూల్‌లో...



తమిళ స్టార్ హీరో అజిత్‌కుమార్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. తెలుగు-తమిళ భాషల్లో తెరకెక్కుతున్న ఈ బైలింగువల్ చిత్రానికి 'మార్క్ ఆంటోని' ఫేమ్ అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన కీలక షెడ్యూల్ హైదరాబాద్‌లో జరుగుతోంది. సంక్రాంతి కానుకగా 2025లో చిత్రం విడుదలవుతోంది.

కొత్తగా...

# నిరీక్షణకు తెర



'కేజీఎఫ్' తర్వాత యశ్ ఏ సినిమా చేస్తారా అని ఎదురు చూస్తున్న అభిమానుల నిరీక్షణకు తెర పడింది. ఆయన హీరోగా నటించే పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్.. ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' చిత్రం షూటింగ్ బెంగళూరులో పూజా కార్యక్రమాలతో మొదలైంది. యశ్ పుట్టిన రోజున ప్రారంభమైన ఈ చిత్రానికి గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. పవర్‌ఫుల్ కథతో, ఎమోషనల్ సీన్స్‌తో విజువల్‌గా ఉన్నతంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తామని నిర్మాత వెంకట్ కె నారాయణ చెప్పారు.

# నిర్మాతగా మారిన దర్శకుడు



సీనియర్ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిశోర్ నిర్మించే 'తల్లి మనసు' చిత్రం షూటింగ్ శుక్రవారం ఉదయం అన్నపూర్ణ స్టూడియోలో మొదలైంది. ముహూర్తపు షాట్‌కు ఏషియన్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ నారంగ్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా, సీనియర్ నిర్మాత పోకూరి బాబూరావు తొలి క్లాప్ ఇచ్చారు. 'టైటిల్‌ను బట్టి చూస్తేనే ఇది ఎంత మంచి సబ్జెక్టో మీకు అర్థమవుతుంది' అన్నారు ముత్యాల సుబ్బయ్య. ఓ మధ్యతరగతి తల్లి చుట్టూ తిరిగే కుటుంబ కథా చిత్రమిదని దర్శకుడు శ్రీనివాస్ చెప్పారు.

## కర్ణాటక నాటక అకాడమీ పురస్కారాన్ని తిరస్కరించిన ప్రకాశ్‌రాజ్



కర్ణాటక నాటక అకాడమీ వార్షిక పురస్కారాన్ని విలక్షణ నటుడు ప్రకాశ్‌రాజ్ తిరస్కరించారు. ఈ మేరకు 'ఎక్స్'లో శుక్రవారం పోస్ట్ చేశారు. అభిమానులు, అకాడమీని క్షమాపణలు కోరారు. పురస్కారాన్ని తీసుకునేందుకు తన మనస్సాక్షి అంగీకరించడం లేదని, క్షమించాలని అన్నారు. ఇప్పుడిప్పుడే నాటకరంగంవైపు వెనుతిరిగానని, చేయాల్సిన పనులు ఎక్కువే ఉన్నాయని పేర్కొన్నారు. తనకంటే ఎంతో మంది అర్హులు రంగస్థలంలో ఉన్నారని, అందుకే తన మనస్సాక్షి అంగీకరించడం లేదని, పురస్కారాన్ని తిరస్కరించానని తెలిపారు.

బెంగళూరు (ఆంధ్రజ్యోతి)

# నేనా.. సింగిలా..!



కీర్తి సురేశ్ నటించిన తమిళ చిత్రం 'రఘుతాత'. ఈ నెల 15న సినిమా విడుదలవుతోంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో ఉన్న ఆమె.. ఓ పాడ్‌కాస్ట్‌లో ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. "ప్రస్తుతం నా కెరీర్‌ను ఎంతో బాగా ఆస్వాదిస్తున్నాను. నా దృష్టిలో పెళ్లి అంటే ఇద్దరు వ్యక్తులు ఒకరికొకరు గౌరవం ఇచ్చుకుంటూ జీవితాంతం కొనసాగడమే" అని పేర్కొన్నారు. ఓ విలేఖరి మీరు సింగిలా అని ఆమెని అడగ్గా.. "నేను మీకెప్పుడు సింగిల్ అని చెప్పలేదు కదా" అని బదులిచ్చారు. దీంతో ఆమె రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ వస్తున్న వార్తలు నిజమేనేమో అని అభిమానులు భావిస్తున్నారు.

# దుబాయ్‌లో అమ్మేస్తాడేమో...

తాప్సీ పన్ను నటించిన 'ఖేల్ ఖేల్ మే' ఈ నెల 15న విడుదలవుతోంది. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె మీడియాతో ముచ్చటించి ఓ ఆసక్తికర విషయాన్ని తెలియజేశారు. "నేను, నా భర్త మథియాస్ బో 2013లో మొదటిసారి కలుసుకున్నాం. మొదటి సారి తనతో డేటింగ్‌కు వెళ్లాల్సినప్పుడు నన్ను దుబాయ్ రమ్మని మథియాస్ ఆహ్వానించాడు. ఆ విషయం నా మిత్రురాలికి చెబితే.. జాగ్రత్త.. ఆయన నిన్ను దుబాయ్‌లో అమ్మేస్తాడేమో.. ఎందుకైనా మంచిది.. మా అక్క నంబర్ తీసుకో" అని ఓ స్నేహితురాలు చెప్పిన విషయాన్ని ఆమె గుర్తుచేసుకున్నారు.



# ఎన్టీఆర్ మునిమనవడితో



నందమూరి హరికృష్ణ, బాలకృష్ణలతో సినిమాలు రూపొందించిన దర్శకుడు, సీనియర్ ఎన్టీఆర్ వీరాభిమాని అయిన వై.వి.ఎస్. చౌదరి తాజాగా ఓ చిత్రాన్ని రూపొందించనున్నారు. న్యూ టాలెంట్ రోర్స్ (ఎన్.టి.ఆర్.)పతాకంపై ఆయన సతీమణి గీత ఈ సినిమాను నిర్మించనున్నారు. సీనియర్ ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు నందమూరి తారక రామారావు ఈ చిత్రంతో హీరోగా పరిచయమవుతున్నారు. అలాగే తెలుగు అమ్మాయి వీణా రావుని హీరోయిన్‌గా పరిచయం చేస్తున్నట్లు శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో వై.వి.ఎస్. చౌదరి చెప్పారు.

# సుప్రీం కోర్టులో లాపతా లేడీస్ ప్రదర్శన

బాలీవుడ్ చిత్రం 'లాపతా లేడీస్'కు అరుదైన గౌరవం దక్కింది. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు చరిత్రలో తొలిసారి ప్రదర్శించిన సినిమాగా చరిత్ర సృష్టించింది. సుప్రీం కోర్టు వజ్రోత్సవాలను పురస్కరించుకొని 'లాపతా లేడీస్'ను శుక్రవారం సాయంత్రం కోర్టు ఆడిటోరియంలో ప్రత్యేకంగా ప్రదర్శించారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌తో పాటు ఇతర న్యాయమూర్తులు, న్యాయస్థానం సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలసి ఈ చిత్రాన్ని వీక్షించారు. తన సొంత ప్రొడక్షన్‌లో ఆమిర్‌ఖాన్ ఈ చిత్రాన్ని నిర్మించగా, ఆయన మాజీ భార్య కిరణ్‌రావు దర్శకత్వం వహించారు. వారిద్దరూ ఈ ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. లింగ సమానత్వం నేపథ్యంలో తెరకెక్కిన 'లాపతా లేడీస్' చిత్రం ఈ ఏడాది మార్చిలో విడుదలైంది. కమర్షియల్‌గా విజయం సాధించకపోయినా, విమర్శకుల ప్రశంసలతో పాటు పలు పురస్కారాలు అందుకుంది.

## ప్రేమకథను ప్రశంసిస్తున్నారు



విజయ్‌శంకర్ హీరోగా నటించిన 'పాగల్ వర్సెస్ కాదల్' చిత్రం శుక్రవారం సినిమా విడుదలై మంచి టాక్‌తో దూసుకుపోతోంది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ "డైరెక్టర్ ఈ కథ చెప్పినప్పుడు చాలా కొత్తగా అనిపించింది. కథకు అందరూ కనెక్ట్ అయ్యారు. ప్రేమకథ కొత్తగా ఉందని ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు. ఈ సినిమా విజయం సాధించడంతో ఎంతో ఆనందంగా ఉంది. యూత్, ఫ్యామిలీ.. ఇలా అన్ని వర్గాలకు చెందిన ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తున్నారు" అని చెప్పారు.

## ప్రణయ గాథ



ఎస్.ఎస్. సైదులు, భ్రమరాంబిక, అర్పిత లోహి ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం '1980ల రాధే కృష్ణ'. ఇస్మాయిల్ షేక్ దర్శకత్వంలో ఊడుగు సుధాకర్ నిర్మిస్తున్నారు. శుక్రవారం ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు ఇస్మాయిల్ షేక్ మాట్లాడుతూ "ఇదో అద్భుతమైన ప్రేమ కథ. ఈ సినిమా ప్రేక్షకులను తప్పకుండా అలరిస్తుంది" అని చెప్పారు.

# 'డీల్' కుదిరిందా?



హీరో హను కోట్ల స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'డీల్'. పద్మారమా కాంతారావు, కొల్వి రామకృష్ణ నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా హను కోట్ల మాట్లాడుతూ "ఇదో డిఫరెంట్ కథతో వస్తున్న సినిమా. సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా అందరినీ అలరిస్తుంది" అని తెలిపారు.



వర్సిటీకి దక్కిన న్యాక్ ఎ ప్లస్ గ్రేడ్ పత్రాలను చూపుతున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య కంచర్ల గంగాధరరావు

## సమష్టి కృషి ఫలితంగానే నాక్ ఏ ప్లస్ గ్రేడ్

● వీసీ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు

పెదకాకాని, ఆగస్టు 9: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి సమష్టి కృషితోనే నాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధ్యమైందని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు అన్నారు. నాక్ కౌన్సిల్ నుంచి గురువారం వర్సిటీ కేటాయించిన నాక్ గ్రేడును నిర్ధారిస్తూ ప్రత్యేక సర్టిఫికెట్‌ను వర్సిటీకి పంపించారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వీసీ మాట్లాడుతూ నాక్‌కు సంబంధించి వర్సిటీ సాధించిన ఘనతగా పేర్కొన్నారు. గ్రేడు సాధనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. నాక్ ఏ ప్లస్‌కు అనుసరించిన కార్యాచరణను నిరంతరం కొనసాగించాలన్నారు. ముఖ్యంగా ఆధ్యాపకులు వారు చేసే పరిశోధన పబ్లికేషన్‌లకు విశ్వవ్యాప్త గుర్తింపు ఉండేలా చూడాలన్నారు. అందుకుగాను స్కోపస్ వంటి ప్రముఖ జర్నల్స్‌ను ఎంపికచేసుకుని వాటికి అనుగుణంగా పరిశోధనపత్రాలు ప్రచురితమయ్యేలా చూడాలన్నారు. అలాగే అధ్యాపకులకు ఉన్న పేటెంట్ హక్కులను మరింత విస్తృతం చేసుకోవాలని సూచించారు. బోధన, పరిశోధనరంగాలలో విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి రెక్టార్ ప్రొఫెసర్ రత్నషీలామణి, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం, ప్రిన్సిపాల్స్ సిద్దయ్య, ఈ.శ్రీనివాస్ రెడ్డి, ప్రొఫెసర్ జాన్సన్, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర్లు, పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డి.రామచంద్రన్, సీడీసీ డీన్ ప్రొఫెసర్ వి. రవికుమార్, కోఆర్డినేటర్లు ప్రొఫెసర్ ఎం.సుబ్బారావు, ఎన్వీ కృష్ణారావు, డాక్టర్ బ్రహ్మాజీరావు, డాక్టర్ దివ్యతేజమూర్తి, డాక్టర్ కృష్ణసత్య, ఆర్‌వీఎస్‌ఎస్‌ఎన్ రవికుమార్, డాక్టర్ పి.రవి, ప్రొఫెసర్ సంధ్యకోల్, డాక్టర్ గోపికృష్ణ తదితరులు మాట్లాడారు.

# జిల్లాకు 95 ఆర్టీసీ కొత్త బస్సులు

● కూటమి ప్రభుత్వం రాకతో కొత్తగా ప్రతిపాదనలు
● త్వరలోనే అందుబాటులోకి..

గుంటూరు, ఆగస్టు 9: విభజిత గుంటూరు జిల్లాకు 95 కొత్త ఆర్టీసీ బస్సులు సమకూరనున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో ఆర్టీసీలో కొత్త బస్సుల ప్రతిపాదనలు మొదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 800 బస్సులు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఇటీవల రోడ్డు రవాణాశాఖ మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా జిల్లాకు కూడా కొత్త బస్సులు అందుబాటులోకి రానున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి ఎమ్ రవికాంత్ తెలిపారు. కాగా కొత్త బస్సుల్లో 47 అద్దె బస్సులు కాగా మరో 48 బస్సులు ఆర్టీసీ సంస్థకి సంబంధించిన సర్వీసులుగా పేర్కొన్నారు. 25 పల్లెవెలుగు సర్వీసులు, 14 సూపర్ లగ్జరీలు, 9 అల్ట్రాడీలక్స్ మరో 47 ఎక్స్‌ప్రెస్‌లు అందుబాటులోకి రానున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతోనే అద్దె బస్సుల ప్రతిపాదనలతో పాటు ఆర్టీసీ సంస్థ సొంతంగా కొత్త బస్సులు సమకూర్చునేలా ఏర్పాట్లుచేస్తోంది. ఇటీవలనే గుంటూరు నుంచి హైదరాబాద్‌కు రెండు బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. కాగా విభజిత గుంటూరు జిల్లాలో మొత్తం బస్సులు 500 లోపుగా ఉన్నట్లు చెబుతున్నారు. వీటిల్లో అత్యధిక శాతం డొక్కు బస్సులే. అధ్వానపు బస్సులతోనే నెట్టుకొస్తున్నారు.

**మొరాయిస్తున్న బస్సులు....**

అత్యధిక శాతం కాలంచెల్లిన బస్సులు ఉండటంతో మార్గమధ్యంలో మొరాయిస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో ఏ ఒక్క బస్సునూ సమకూర్చకపోవటంతోనే ఈ సమస్యలు ఎదురవుతున్నాయని ఆర్టీసీ గ్యారేజ్ కార్మికులే చెబుతున్నారు. అంతేగాక గ్యారేజ్‌ల్లోనూ బస్సుల నిర్వహణ కూడా కష్టతరంగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మరో వైపు అధ్వానపు రహదారులు కూడా బస్సులను గుల్ల చేస్తున్నాయని డ్రైవర్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం రాకతో ఆర్టీసీ అభివృద్ధిపై దృష్టి పెట్టటంతో ఆర్టీసీ ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేటి నుంచి రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు ప్రారంభం

● పోటీల్లో పాల్గొననున్న 26 పురుషులు, మహిళా జట్లు

వినుకొండటౌన్, ఆగస్టు 9: పట్టణంలోని వెల్లటూరు రోడ్డులోగల గుడ్ షఫర్డ్ పాఠశాలలో ఈనెల 10 నుంచి సోమవారం వరకు (10, 11, 12 తేదీలలో) రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ నరసింహారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల నుంచి, 13 పురుషులు జట్లు, 13 మహిళా జట్లు పాల్గొంటాయన్నారు. పోటీల్లో భాగంగా క్రీడాకారులకు పాఠశాల డైరెక్టర్, డాక్టర్ ఇన్నారెడ్డి చేతుల మీదుగా క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఆదేవిధంగా క్రీడాకారులకు మూడు రోజుల పాటు అవసరమైన వసతి, ఆహార సౌకర్యం ఏర్పాటుచేస్తున్న డాక్టర్ ఇన్నారెడ్డికి ఆర్గనైజింగ్ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. పోటీలను వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు.

## 11న రాష్ట్రస్థాయి సిలంబం కర్రసాము పోటీలు

గుంటూరు(తూర్పు), ఆగస్టు 9: సిలంబం స్టిక్ ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ స్టేడియంలో ఈ నెల 11 తేదీన రాష్ట్రస్థాయి సిలంబం కర్రసాము పోటీలు, ఎంపికలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డీఎస్ క్రిష్టఫర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు సెప్టెంబరులో జరిగే జాతీయ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఇతర వివరాలకు అదే రోజున స్టేడియంలోని కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## 18న జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు

మంగళగిరి సిటీ, ఆగస్టు 9: గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్ మెన్ అండ్ ఉమెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్, బెంచిప్రెస్ పోటీలు ఈ నెల 18వ తేదీన తెనాలిలో జరుగుతాయని అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్మాకుల విజయ భాస్కరరావు, షేక్ సంధాని తెలిపారు. అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ఘట్టమనేని సాయిరేవతి, క్విక్‌జిమ్ పర్యవేక్షణలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఉదయం 8 గంటలకు శరీర బరువు చూడడం జరుగుతుందని, పోటీల్లో పాల్గొనదలచిన వారు సంబంధిత వయసు ధ్రువీకరణ పత్రాలతో నిర్ణీత సమయానికి హాజరుకావాలని కోరారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలియజేశారు. వివరాలకు సెల్: 9346307979, 9700844497 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# నాగార్జున సాగర్ 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల

26 క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు



నిండుకుండలా మారిన పులిచింతల ప్రాజెక్టు



మాచర్ల రూరల్, ఆగస్టు 9: నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ 26 క్రస్ట్‌గేట్ల ద్వారా ప్రాజెక్ట్ అధికారులు శుక్రవారం నీటిని విడుదల చేశారు. 22 క్రస్ట్‌గేట్లను 5 అడుగులు, 4గేట్లను 10అడుగుల మేర ఎత్తి 2,30,504 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. కాగా నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం 587.50 అడుగులు ఉంది. ఇది 305.80 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 8680 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 8367, 26 క్రస్ట్‌గేట్ల ద్వారా 2,30,504, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29,029, ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 1800, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 2,78,380 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 3,11,491 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. కాగా 26 క్రస్ట్‌గేట్ల ద్వారా నీరు విడుదల చేస్తుండడంతో తిలకించేందుకు పర్యాటకులు శుక్రవారం విజయపురిసౌత్‌కు పోటెత్తారు. రహదారులు పర్యాటకులతో కిక్కిరిసిపోయాయి. పర్యాటకులు సెల్ఫీలు దిగుతూ సందడిగా గడిపారు.

### 42 టీఎంసీలకు చేరిన నదీ జలాలు

● వరదతో పోటెత్తిన పులిచింతల

అచ్చంపేట, ఆగస్టు 9: పులిచింతల ప్రాజెక్టులో శుక్రవారం 42.16 టీఎంసీల నీటి నిల్వ ఉంది. పులిచింతల ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ప్రాజెక్టు వద్ద వరదనీరు పోటెత్తటంతో 11 గేట్ల ద్వారా కృష్ణా జలాలను దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ నుంచి 2,30,244 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ఇదిలా ఉండగా ప్రాజెక్టు నుంచి 2,42,355 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదలవుతోంది. 12వేల క్యూసెక్కుల నీరు పవర్ జనరేషన్ ద్వారా నదికి చేరుతోంది. ఆరు గేట్లను 2.50 మీటర్లు, మరో ఐదు గేట్లు మూడు మీటర్లు ఎత్తి కృష్ణాజలాలను దిగువకు విడుదల చేస్తున్నారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో కృష్ణానదికి వరదనీరు పోటెత్తటంతో మత్స్యకారుల పడవలు ఒడ్డుకు చేరాయి. ప్రయాణికులను దాట వేసే పడవలు కూడా పూర్తిస్థాయిలో నిలిచిపోయాయి.

# తగ్గుముఖం పట్టిన వరద

● ఊపిరి పీల్చుకున్న లంక గ్రామాల ప్రజలు

వరద నీటిలో నానుతున్న ఇటుక బట్టీలు





వరద నీటి బారినపడిన అరటి తోట

పోతార్లంక చప్టాపై ప్రవహిస్తున్న వరద నీరు



కొల్లూరు, ఆగస్టు 9: కృష్ణానదికి వరద తగ్గుముఖం పట్టింది. గత కొద్దిరోజులుగా వరద విపత్తుపై అధికారుల హడావుడితో భయాందోళనలకు గురైన లంక గ్రామాల ప్రజలు వరద ముంపు తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు. శుక్రవారం వరద గంటగంటకు తగ్గుతోంది. అయితే గురువారం సాయంత్రం వరద ఉధృతి వల్ల చిన్నరేవులో నుంచి ప్రవహించిన నీరు పల్లపు ప్రాంతాల్లోని పంట పొలాలను ముంచెత్తుతూ దోనేపూడి వద్ద పోతార్లంక చప్టాపై నుంచి ప్రవహిస్తోంది. దీంతో అక్కడ కొన్ని గంటలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అక్కడ కూడా చప్టాపై వరదనీరు తగ్గడంతో రాకపోకలు కొనసాగుతున్నాయి. అక్కడక్కడ పల్లపు ప్రాంతాల్లోని అరటి, అపరాలు, కూరగాయలు, పశుగ్రాసాల్లోకి వరద నీరు భారీగా చేరింది. దీని వల్ల ఆయా పంటలు స్వల్పంగా దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని రైతులు చెబుతున్నారు. చిన్నరేవు వెంబడి ఉన్న ఇటుక బట్టీలు వరదనీటి ముంపునకు గురయ్యాయి. పెసర్లంక అరవింద వారధి గండి వద్ద పోసిన కట్ట వరద ఉధృతికి తట్టుకుని నిలవడంతో ఆ ప్రాంతంలోని పంట పొలాలు, ఇటుక బట్టీల్లో నీరు చేరలేదు. కొంత సీపేజ్ వల్ల అక్కడ వరద నీరు స్వల్పంగా వచ్చినప్పటికీ ఆ గ్రామ సర్పంచ్ వెలివెల బసవరత్తయ్య ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ యంత్రాల సహాయంతో కట్టను పటిష్టపరుస్తూ చర్యలు తీసుకోవడంతో ఆ ప్రాంతంలో వరదనీరు చేరలేదు.

# గణపవరంలో మహిళ హత్య



హత్యా స్థలంలో వివరాలు నమోదు చేసుకుంటున్న రూరల్ సీఐ సుబ్బ నాయుడు

నాదెండ్ల, ఆగస్టు 9: మండలంలోని గణపవరం గ్రామంలో షేక్ మస్తాన్‌బీ(45) అనే మహిళ హత్యకు గురైంది. ఈ ఘటన శుక్రవారం గ్రామంలో సంచలనం కలిగించింది. హత్య గావించబడ్డ మస్తాన్‌బీకి ఇరువురు కుమార్తెలు ఉన్నారు. భర్త నాగూర్ సాహెబ్ మూడు నెలల క్రితం మృతి చెందాడు. సొంత ఇల్లు లేక పోవటంతో మస్తాన్‌బీ శివాలయం వీధిలోని వాటర్ ప్లాంట్ సమీపంలో గల పీర్ల చావిడికి చెందిన ఒక గదిలో నివాసం ఉంటున్నది. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మాలిక్‌రాజు అనే వ్యక్తి మూడు సంవత్సరాలుగా రాజీవ్‌గాంధీ కాలనీలో ఉంటున్నాడు. ఇటీవల అతని ఇంటి యజమానులు అతన్ని ఖాళీ చేయించారు. ఒక మేస్త్రీ ద్వారా తాత్కాలికంగా పీర్ల చావిడికి చెందిన రెండవ గదిలో ఉంటున్నాడు. అతనికి గది ఇవ్వటాన్ని స్థానికులు కొందరు వ్యతిరేకించారు. రెండు గదులకు మధ్య చిన్న గోడ మాత్రమే ఉంది. గ్రామంలో నివాసం ఉంటున్న మస్తాన్‌బీ చిన్న కుమార్తె జాన్‌బీ ఉదయం తల్లికి టీ ఇచ్చేందుకు పీర్ల చావిడి గదికి వచ్చిచూడగా తల్లి విగతజీవిగా పడి ఉండటాన్ని గమనించింది. కాళ్ళు చేతులు కట్టి వేసి దుస్తులు మెడకు బిగించి ఆమెను హత్య చేశారు. పక్క గదిలో ఉంటున్న మాలిక్‌రాజు పరారీలో ఉన్నాడు. మాలిక్‌రాజు ఆమెను అఘాయిత్యం చేసేందుకు ప్రయత్నించగా ప్రతిఘటించటంతో హత్య చేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బనాయుడు, ఎస్ఐ బాల రామిరెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. డాగ్ స్క్వాడ్‌ను గ్రామానికి రప్పించగా జాతీయరహదారి సమీపంలోని ఒక మిల్లు వరకు వచ్చి కుక్క నిలిచిపోయింది. సీఐ సుబ్బ నాయుడు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జడ్పీ హైస్కూలు అభివృద్ధికి రూ.30 లక్షల వితరణ

● ఎన్‌ఆర్‌ఐ సోదరుల దాతృత్వం ● తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రార్థన మందిరం నిర్మాణం



గ్రామస్తులు, పాఠశాల సిబ్బందితో మాట్లాడుతున్న ఎన్‌ఆర్‌ఐ సోదరులు

వట్టిచెరుకూరు, ఆగస్టు 9: తమ తండ్రి విధులు నిర్వహించి, తమకు విద్యాబుద్ధులు నేర్పి, శిఖరాలకు చేరువ చేసిన పాఠశాల అభివృద్ధికి తాము చేయూత నివ్వడం ఎంతో సంతోషాన్నిస్తుందని ఎన్‌ఆర్‌ఐ సోదరులు త్రిపురనేని ప్రభాకరరావు, రవికుమార్, భాస్కరరావులు తెలిపారు. శుక్రవారం వారు మండలం పరిధిలోని గారపాడు గ్రామం బొమ్మిడాల కోటిరత్నం జడ్పీ హైస్కూలును ప్రముఖ పారిశ్రామికవేత్త బోసురెడ్డితో కలిసి సందర్శించారు. తమ తండ్రి త్రిపురనేని సాంబశివరావు, తల్లి లక్ష్మీకాంతమ్మల జ్ఞాపకార్థం పాఠశాలలో ప్రార్థన మందిరం నిర్మాణానికి రూ.30లక్షల విరాళాన్ని అందజేస్తున్నట్లు ఎన్‌ఆర్‌ఐ సోదరులు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ తండ్రి త్రిపురనేని సాంబశివరావు 1962 నుంచి 1968 వరకు ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించారన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న తాము, సోదరి బుజ్జి అనంతరం గుంటూరు వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తిచేసి అమెరికా వెళ్ళి వైద్యవృత్తిలో స్థిరపడ్డామన్నారు. గతంలో జీజీహెచ్ అభివృద్ధికి రూ.కోటి విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద, పూర్వ విద్యార్థి తాటి వీరయ్య, సర్పంచ్ భవనం సుబ్బారెడ్డి, మన్నవ ప్రసాదరావు, ఆరుమళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.30 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

### బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 94, 102, 113 |
| చికెన్ విత్ స్కిన్ | 182.00 |
| చికెన్ స్కిన్ లెస్ | 192.00 |


ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

**ఉద్యోగావకాశాలు**

→ నల్లపాడులోని డాక్యుమెంట్ రైటర్ గారి ఆఫీసులో పని చేయుటకు తెలుగు ఇంగ్లీషు DTP ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, సంప్ర॥ 9440260482. AJG-191793

→ గుంటూరు దయాగ్నోస్టిక్స్ డిస్ట్రిబ్యూటర్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్, డెలివరీ బాయ్స్ కావలెను. గుంటూరు వారికి మాత్రమే. సంప్ర॥ 70137 86366. KC-434

→ అతిథి గృహ ఫుడ్స్ నందు పనిచేయుటకు మహిళలు కావలెను. సేల్స్ గర్ల్స్ మరియు పిండివంటలు తయారు చేయుటకు హెల్పర్స్ కావలెను. వయస్సు 18 నుండి 35 సం॥లోపు మాత్రమే. టైమ్ : ఉ 8 గల నుండి సా. 8 గల వరకు మరియు ఉ 9 గల నుండి సా. 9 గల వరకు, ఆకర్షణీయమైన జీతం, (పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ కలదు). లక్ష్మీపురం హరిహర మాల్ ప్రక్కన, గుంటూరు. ఫోన్ నెం: 9396971898. MA-563

→ TRANSPORT MANAGER * Graduate Male candidate with minimum experience of 10 to 15 years in transport industry. * Arranging driver for 40' feet trailer. * Handling entire transport operations and maintenance. CONTACT : 8125515555 AJH-0592

**PLOT FOR SALE**

→ రాజధాని గుంటూరు, విజయవాడలో 15 వెంచర్లలో CRDA ఫ్లాట్స్ పూలింగ్ ల్యాండ్స్ అపార్ట్‌మెంట్స్ వెంచర్స్‌కి పొలాలు, ఫామ్‌ల్యాండ్స్ అతితక్కువ ధరలలో కలవు. సెల్: 93904 51999 AJO-200052

→ 3 నేషనల్ హైవేలకు అతి దగ్గర్లో 5వ సం॥ నుంచి ఆదాయం మొదలు, 8 లక్షలకే 22 సెంట్లు 1065 గజాలు, ఐంద్రివనం, # ముండ్లమూరు, అద్దంకి. సంప్ర : 85000 31223. AJV-4013

**అద్దెకు**

→ Sri Padmavathi Sreenivasa Nilayam, Opp. Municipal Park, Brodipet, 6/12 Cross Road, Single Bed, Kitchen 2nd Floor, Pref Brahmins, Rs. 7500, Cont: 9972291711. AJG-191794

→ గుంటూరు సిటీ జిన్నా టవర్ ఎదురు సెంట్రల్ కేఫ్ లాడ్జి 18 సింగిల్ రూమ్స్, 12 డబుల్ బెడ్ రూమ్స్ పైన 3 త్రిబుల్ బెడ్ రూమ్స్ A.C ఇంటితో కలిపి, 12 CC కెమెరాలు, 20 TV లతో అద్దెకు కలదు. అద్దె నెలకు 60,000/- సంప్రదించండి సెల్ నెం : 0863 2222755, 7793946666. AJG-191797

**రియల్ ఎస్టేట్**

→ గుంటూరు జిల్లాలో శ్రీభ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర॥ 9848986831. SJAA-148

**పోయినవి**

→ కావటి ఆంజనేయులు S/o. అంకమ్మరావు, గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, నంబూరు గ్రామం, D.No.12-32 రు కి చెందిన విక్రయ దస్తావేజు నెంబర్ 2602/2014 మరియు లింక్ దస్తావేజు నెంబర్ 133/2013 ఒరిజినల్స్ ది. 1-08-2024 మెడికల్ క్లబ్ గుంటూరు వద్ద బస్సు ఎక్కుతున్న సమయంలో పోయినది దొరికినవారు పై అడ్రస్‌కు పంపగలరు. AJG-191792

**FLAT FOR SALE**

→ Gunturu, Vidyanagar, 1st Line, 8th Cross Road, Opp. Neelampati Laxmi Temple : E/F, New 3 BHK (1700 S.ft) Flats Sale : 9963779802 / 8309660263 AJB-4024

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు 99854 03281 సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

| | |
|---|---|
| గుంటూరు 1 టౌన్ | 97036 18725 |
| గుంటూరు 2 టౌన్ | 99854 01056 |
| తెనాలి | 99854 11202 |
| నరసరావుపేట | 99854 11206 |
| బాపట్ల | 99663 35084 |
| పిడుగురాళ్ళ | 93909 05725 |
| మంగళగిరి | 93986 73618 |
| అమరావతి | 95027 86195 |
| పొన్నూరు | 97042 99094 |
| రేపల్లె | 99854 12254 |
| చిలకలూరిపేట | 99639 84109 |
| వినుకొండ | 99662 50266 |
| మాచర్ల | 88861 19952 |
| సత్తెనపల్లి | 91103 23914 |
| ప్రత్తిపాడు | 63004 34285 |

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

బహిరంగ ప్రకటన

ICICI Bank సమోదిత కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్, చక్లీ సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390007 కార్పొరేట్ కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి - 400051

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌకర్యం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను ఆగస్టు 20, 2024న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం -https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

| రుణ ఖాతా నం. | వినియోగదారు పేరు |
|---|---|
| శాఖ పేరు: ఆదోని | |
| 068705017678 | [illegible] |
| 068705017307 | బోయ శ్రీనివాసులు |
| శాఖ పేరు: అమలాపురం | |
| 044105009906 | మొహమ్మద్ అన్వర్ ఇమాన్ |
| 044105009910 | మహ్మద్ అన్వర్ ఇమాన్ |
| శాఖ పేరు : అనంతపురం | |
| 043905017593 | అంప గొని పరంధామ |
| 043905017403 | [illegible] |
| 043905017363 | బి ఆశ్వర్థ నారాయణ |
| 043905016628 | నాగు బాబు వెంకట రమణేశ ప్రసాద్ |
| శాఖ పేరు: అనంతపురం - బళ్లారి రోడ్డు | |
| 460405000043 | [illegible] |
| శాఖ పేరు: అనంతపురం-రామ్ నగర్ | |
| 355105003202 | [illegible] |
| 355105003165 | [illegible] |
| [illegible] | [illegible] |

తేది: 10.08.2024
ప్రదేశం: అనంతపురము, శ్రీసత్యసాయి, తిరుపతి, తూర్పుగోదావరి, కాకినాడ, డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ, కర్నూలు, నంద్యాల, విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, వైఎస్ఆర్, అన్నమయ్య, గుంటూరు, పల్నాడు, బాపట్ల, కృష్ణ, ఎన్‌టిఆర్, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు, నెల్లూరు, శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, ఏలూరు, పార్వతీపురం మన్యం, కరీంనగర్, ఆంధ్రప్రదేశ్, చిత్తూర్, అనంతపూర్, ఆదిలాబాద్, హిందూపూర్, విజయవాడ, హుజూర్‌నగర్, కడప, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ, శ్రీకాకుళం, కోరుట్ల, తుని, తూర్పుగోదావరి, కొత్తగూడెం, విజయనగరం, తాండూరు (రంగారెడ్డి జిల్లా).

సం/-
అధీకృత అధికారి,
ICICI బ్యాంక్ లిమిటెడ్ తరఫున

# పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు



న్యాయవిజ్ఞాన సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కుమారస్వామి తదితరులు

## న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు

పిడుగురాళ్ల, ఆగస్టు 9: మండల లీగల్ అథారిటీ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక 6వ సచివాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి ఎం.మురళీగంగాధరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టాలపై కనీస అవగాహనను కలిగి ఉండాలని సూచించారు. రాజీ పడదగిన కేసుల్లో ఉండే రాజీ మార్గాలను వివరించారు. వృద్ధులు, వికలాంగులు, పింఛన్ల మంజూరు విషయంలో అశ్రద్ధ చేయవద్దని అధికారులకు సూచిం చారు. కార్యక్రమంలో న్యాయవాదులు కోపూరి వెంకటేశ్వర్లు, సచివాలయ అడ్మిన్లు పాల్గొన్నారు.



లింగంగుంట్లలో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి

## రాష్ట్రాభివృద్ధే సీఎం చంద్రబాబు ధ్యేయం

● మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్

పెదకూరపాడు, ఆగస్టు 9 : రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రాభివృద్ధి, ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మండలంలోని లింగంగుంట్ల, కాశిపాడు గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధి శూన్యమని, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. రాజధాని అమరావతిలో పనులను వేగవంతం చేసిందన్నారు. తొందరలోనే అన్నక్యాంటీన్ల ప్రారంభం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం వంటివి అమలుచేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అర్తిమళ్ళ రమేష్, మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామగోపాలరావు, గల్లా బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లె-సికింద్రాబాద్ రైలుకి హోల్టింగ్ ఇవ్వాలి

పెదకూరపాడు, ఆగస్టు 9 : రేపల్లె-సికింద్రాబాద్ రైలుకి పెదకూరపాడులో హోల్టింగ్ కల్పించాలని అరసం రాష్ట్ర కార్యదర్శి కొమ్మాలపాటి శరత్ చంద్ర జ్యోతిశ్రీ, రైతుసంఘం జిల్లా కార్యదర్శి దర్శి శేషారావులు శుక్రవారం వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెదకూరపాడులో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. గతంలో పెదకూరపాడులో ఈ రైలుకి హాల్ట్ ఉండేదని, అనంతరం హాల్ట్ ఎత్తి వేయటంతో ఎంతో మంది ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రేపల్లె-సికింద్రాబాద్ రైలుతో పాటు, పల్నాడు ఎక్స్‌ప్రెస్‌కూ హాల్ట్ కల్పించాలని ఏఐటీయూసీ నియోజక వర్గ అధ్యక్షుడు మునగోటి శ్రీనివాసరావు కోరారు.

## బుద్ధదేవ్ మృతికి సీపీఎం నేతల నివాళి

క్రోసూరు, ఆగస్టు 9 : పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ బట్టాచార్య మృతికి సంతాపంగా నియోజకవర్గ సీపీఎం నేతలు శుక్రవారం క్రోసూరులోని నియోజక పార్టీ కార్యాలయంలో బట్టాచార్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గంజిమాల రవిబాబు మాట్లాడుతూ సీఎంగా జ్యోతిబసు బెంగాల్‌ను వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు ఆవుల ఆంజనేయులు, తిమ్మిశెట్టి హనుమంతరావు, చిలకా ఏసయ్య, షేక్ ముస్తఫా, గోపాలకృష్ణ, కంభంపాటి అనూష తదితరులు పాల్గొన్నారు.

**సత్తెనపల్లి:** పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ బట్టాచార్య సంతాప సభను శుక్రవారం స్థానిక పుతుంబాక భవన్‌లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సీపీఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు గద్దె చలమయ్య, పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.


**బహిరంగ ప్రకటన**

మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మాచర్ల బ్రాంచ్ వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... **ఇల్లచెరువు శ్రీనివాసరావు** గారి భార్య **ఇల్లచెరువు సైదమ్మ** గారి ఆస్తిని తనఖా పెట్టుకొని **ఇల్లచెరువు శ్రీనివాసరావు** గారు ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లెయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లెయిములు రానిచో మా క్లయింట్ సదరు **ఇల్లచెరువు శ్రీనివాసరావు** గారికి ఋణం మంజూరు చేయును. **షెడ్యూలు :** నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ రిజిస్ట్రార్ యిలాకా, రెంటచింతల మండలం, పాలువాయి గ్రామ పంచాయతీకి చెందిన పాలువాయి గ్రామ సర్వే నెం. 486-1సలో డోరు నెం. 5-38రు అసెస్‌మెంట్ నెం. 838 కలిగి నాకు హక్కు కలిగి నీకు సెటిల్‌మెంట్ చేసి స్వాధీనము చేసిన లోగిలికి హద్దులు **తూర్పు :** బజారు - అ॥15-3అం॥లు, **దక్షిణం :** ఇంద్ల చెరువు నాగయ్య లోగిలి- అ॥ 28-6అం॥లు, **పడమర :** ఇంద్ల చెరువు రమణ లోగిలి- అ॥14-0అం॥లు, **ఉత్తరం :** పున్నం శ్రీను లోగిలి - అ॥29-3 అం॥లు, యీ హద్దుల మధ్య గల 46.9చ॥గ॥ల స్థలములో 430 చ॥అ॥ ఆర్‌సిసి కప్పు గ్రౌండ్ ఫ్లోర్, 320 చ.అ.లు రేకుల కప్పు ఫస్ట్ ఫ్లోర్ లోగిలి. DOC NO : 15500/2024, S.R.O. మాచెర్ల.

**లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ,** న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం.9030595227, 9848052914.



**బహిరంగ ప్రకటన**

మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సత్తెనపల్లి బ్రాంచ్ వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... **మలా రామకులిరెడ్డి** గారి కుమారుడు **మలా దుర్గమంరారెడ్డి** గారి ఆస్తిని తనఖా పెట్టుకొని ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లెయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లెయిములు రానిచో మా క్లయింట్ సదరు **దుర్గమంరారెడ్డి** గారికి ఋణం మంజూరు చేయును. **షెడ్యూలు :** పల్నాడు జిల్లా, నర్సరావుపేట డి.డి., వినుకొండ సబ్ డి., వినుకొండ మండలం, వెంకుపాలెం గ్రామ పంచాయితీలోని వెంకుపాలెం గ్రామ డి.నెం. 150-3వకు రాఖలా దస్తావేజు ప్రకారము ... 20-12-2021న డి.నెం. 3896/2021-వరుగా ... DOC NO : 1650/2022, S.R.O. వినుకొండ.

**లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ,** న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం.9030595227, 9848052914.



**బహిరంగ ప్రకటన**

మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వినుకొండ బ్రాంచ్ వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... **గొడుగు హనుమయ్య** గారి కుమారుడు **గొడుగు వెంకటేశ్వర్లు** మరియు **గొడుగు వెంకటేశ్వర్లు** భార్య **గొడుగు నాగేశ్వరి** గార్ల ఆస్తిని తనఖా పెట్టుకొని ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లెయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లెయిములు రానిచో మా క్లయింట్ సదరు **గొడుగు వెంకటేశ్వర్లు** గారికి ఋణం మంజూరు చేయును. **షెడ్యూలు :** ప్రకాశం డి.డి, యర్రగొండపాలెం స.డి., పుల్లలచెరువు మండలము, పుల్లలచెరువు గ్రామ పంచాయితీ ఏరియాలోని పుల్లలచెరువు గ్రామ రెవిన్యూలో నీకు విక్రయించి స్వాధీనపరచిన ఖాళీ స్థలమునకు నెంబరు వారు వారిపరములు, డోరు నెంబరు 8-60కి సమీపమున 100 చ.గ.లు లేక 0.84 చ.మీ. గల ఖాళీ స్థలమును హద్దులు కొలతలు **తూర్పు :** నక్కా బంగారయ్య గారి స్థలము, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** నక్కా మల్లయ్య గారి స్థలము, **దక్షిణం :** నక్కా కోటయ్య గారి భూమి, ఈ హద్దులకు లోనగు తూర్పు నుండి పడమరకు 80 ఎస్టి అడుగులు ఉత్తరము నుండి దక్షిణమునకు 11.2 పదకొండు పాయింటు రెండు అడుగులు ఈలోనగు 100 చ.గ.ల అక్షరముల నూరు చదరపు గజముల ఖాళీ స్థలము మాత్రము. DOC NO : 988/2007S.R.O. యర్రగొండపాలెం.

**లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ,** న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం.9030595227, 9848052914.


## ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలి

గురజాలటౌన్, ఆగస్టు 9: పంట సాగు చేసే ప్రతి రైతు ఈక్రాప్ నమోదు చేయించుకోవాలని ఏవో సంధ్యారాణి తెలిపారు. శుక్రవారం మండలంలోని పులిపాడులో క్షేత్రస్థాయిలో ఈక్రాప్ నమోదును ఆమె పరిశీలించారు. ఈక్రాప్ వలన ప్రభుత్వ మద్దతు ధరకు పంట కొనుగోలు, ఉచిత పంట బీమా, సున్నా వడ్డీ రుణాలు, ప్రకృతి వైపరీత్యాల వలన పంట నష్టం జరిగితే నష్ట పరిహారం, వ్యవసాయ ఉత్పాదకాలపై రాయితీలు తదితర ఉపయోగాలున్నాయన్నారు. రైతులు రైతు సేవా కేంద్రంలో సంప్రదించి ఈక్రాప్, ఈకేవైసీ నమోదు చేయించుకోవాలన్నారు.

## సీజనల్ వ్యాధులతో అప్రమత్తం

రాజుపాలెం,ఆగస్టు9:సీజనల్ వ్యాధులతో ప్రజలు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు రవితేజ నాయక్ కోరారు. శుక్రవారం మండలంలోని ఆకులగణపవరం, బలిజేపల్లి గ్రామాలలో ఫ్రైడే డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా రవితేజనాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని చెప్పారు. తప్పనిసరిగా దోమ తెరలు వాడాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## విత్తన ఎంపికలో మెలకువలు పాటించాలి

● మండల వ్యవసాయ అధికారి వెంకటనరసయ్య

రాజుపాలెం,ఆగస్టు9: విత్తన ఎంపికలో రైతులు సరైన మెలకువలు పాటించాలని మండల వ్యవసాయశాఖ అధికారి వెంకట నరసయ్య సూచించారు. శుక్రవారం మండలంలోని కోట నెమలిపురి గ్రామంలో నిర్వహించిన పొలంబడి గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ.. రైతులు మంచి రకాలైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని, అప్పుడు చీడ తెగుళ్ల నుంచి పైరుకి రక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో వీఏఏ జయలక్ష్మి, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ఘటనపై సీరియస్

● తల్లిదండ్రుల ఫిర్యాదుతో ఆర్జేడీ, డీఈవో, డీవైఈవో విచారణ

● విధుల్లో నిర్లక్ష్యం కారణంగా ఆరుగురు సస్పెన్షన్

కారంపూడి, ఆగస్టు 9: మండల కేంద్రమైన కారంపూడి మోడల్ స్కూల్లో విద్యార్థినులతో ఉపాధ్యాయుడు బోరుగడ్డ రవికుమార్ అసభ్యంగా ప్రవర్తిస్తుండడంతో గురువారం విద్యార్థినుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని ఆ ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. తమ పిల్లలకు రక్షణ కరువైందని చర్యలు తీసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరడంతో మండల విద్యా శాఖాధికారి పాఠశాలకు చేరుకొని విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదించారు. దీంతో శుక్రవారం ఆర్జేడీ రామలింగారెడ్డి, డీఈవో వెంకటేశ్వర్లు, డీవైఈవో ఏసుబాబు మోడల్ స్కూల్‌కు చేరుకుకొని జరిగిన సంఘటనపై విచారణ నిర్వహించారు. ప్రిన్సిపాల్ నయోమి, వైస్ ప్రిన్సిపాల్ శుభశ్రీ, ఉపాధ్యాయుడు రవికుమార్, జూనియర్ అసిస్టెంట్ ఖాజావలి, హాస్టల్ వార్డెన్ నాగలక్ష్మి, నైట్ వాచ్‌మెన్ రత్నకుమారిలు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారిని సస్పెండ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.



ఉన్నతాధికారులకు వినతిపత్రం అందిస్తున్న కూటమి నేతలు

**అధికారులకు కూటమి నేతల వినతి**

కాగా శుక్రవారం మోడల్ స్కూల్‌కు విచారణకు వచ్చిన ఆర్‌జేడీ రామలింగారెడ్డి, డీఈవో వెంకటేశ్వర్లు, డీవైఈవో ఏసుబాబులకు కూటమి నేతలు వినతిపత్రం అందించారు. విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఉపాధ్యాయుడు రవికుమార్, అతనికి సహకరిస్తున్న ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కర్నా సైదారావు, శెట్టి హనుమంతురావు, షేక్ మోదీన్‌షా, నున్నా జనార్ధన్, లింగాల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ విద్యా వ్యవస్థను మెరుగుపరుస్తాం

● విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి మంత్రి నారా లోకేశ్ కృషి

● మాచర్ల శాసనసభ్యుడు బ్రహ్మానందరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్లటౌన్, ఆగస్టు 9: రాష్ట్రంలో ప్రభుత్వ విద్యావ్యవస్థను మెరుగుపరిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్‌కేబీఆర్ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి కేంద్రంగా మార్చిందని, విద్యార్థులు, యువత పలువురు గంజాయికి అలవాటు పడ్డారన్నారు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోతోం దని, ఎక్కడైనా, ఎవరైనా గంజాయి, మాదక ద్రవ్యాలు తీసుకోవడం, విక్రయిం చడం, రవాణా చేయటం వంటి చర్యలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు తెలిపారు. ఈ ఘటనల్లో నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. యువత నైపుణ్యాభివృద్ధి కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాలను తీసుకొస్తున్నారన్నారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. కళాశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎస్‌కేబీఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ బాలయ్య, లక్ష్మీకుమారి, అధ్యాపకులు బొల్లయ్య, కుమార్, మల్లికార్జునరావు, సుధాకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాచర్లటౌన్, ఆగస్టు9: మాచర్ల నియోజకవర్గ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు డీఈఈ రామయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెంటచింతల ఫీడర్, అగ్నిగుండాలు,కొప్పునూరు, అనుపు, దుర్గి, కోలగుట్ల, ముటుకూరు, రాయవరం, పోలేపల్లి, ఎస్‌తండా సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

**దాచేపల్లి:** విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులతో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నట్లు దాచేపల్లి ఏఈ భగవాన్‌నాయక్ తెలిపారు. ఉదయం 9నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

సత్తెనపల్లి: రెండవ శనివారం నేపథ్యంలో 11కేవీ లైన్‌లో చెట్ల తొలగింపు, సబ్‌స్టేషన్ల మరమ్మతుల కారణంగా పట్టణంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ రవి కిరణ్ తెలిపారు.

## 12 నుంచి శిక్షణా కార్యక్రమాలు

వెల్దుర్తి, ఆగస్టు 9: మండల కేంద్రమైన వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు మండల పరిధిలోని సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నరసింహం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటలకు శిక్షణా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

**దాచేపల్లి:** మండలంలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు మూడురోజుల శిక్షణాతరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటరమణ తెలిపారు. ఈనెల 12నుంచి 14వతేదీ వరకు ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సర్పంచ్‌లు, కార్యదర్శులు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం

పిడుగురాళ్ల, ఆగస్టు 9: గ్రామాలలో పరిశుభ్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని ఎంపీడీవో సుబ్బారావు తెలిపారు. సర్పంచ్‌లు, కార్యదర్శుల రెండోరోజు శిక్షణాశిబిరంలో ఎంపీడీవో సుబ్బారావు మాట్లాడుతూ గ్రామాల్లో మంచినీటి ట్యాంకులను ఎప్పటి కప్పుడు శుభ్రపరచుకోవడంతో పాటు మురుగుకాల్వల్లో వున్న మంచినీటి పైపుల లీకేజీలతో తాగునీరు కలుషితమయ్యే అవకాశం వుందని, పైపు లైన్లను తరచుగా పరిశీలిస్తుండాలని సూచించారు. అనంతరం కామేపల్లిలోని చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

పిడుగురాళ్ల, ఆగస్టు 9: వీరాపురం గ్రామంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన ఏసోబు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా టీడీపీ నాయకులు ఏసోబు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా పర్వతనేని రామారావు మృతుడి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మోపర్తి ప్రకాష్, మైనేని వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎంసీ సభ్యులకు ఘన సత్కారం

మాచవరం, ఆగస్టు 9: మండలంలోని మోర్జంపాడు హైస్కూల్లో నూతనంగా ఎన్నికైన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీమెంబర్లకు శుక్రవారం అభినందన సభ నిర్వహించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా రైతుసంఘం ఉపాధ్యక్షులు డీ.చెన్నయ్యచౌదరి మాట్లాడుతూ నూతనంగా ఎస్ఎంసీ నూతన కమిటీ సభ్యులు పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మబాయి, చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ గోదా పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసీ దినోత్సవం

మాచర్ల రూరల్, ఆగస్టు 9: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శుక్రవారం మండలంలోని విజయపురిసౌత్‌లో ఘనంగా నిర్వహించారు. టీడీపీ గిరిజన నేత కరెంటోత్ పాండు నాయక్ ఆధ్వర్యాన సేవాలాల్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో టీడీపీ నేత బసివిరెడ్డి, మూఢావత్ బాలాజీ నాయక్, మంగ్యా నాయక్, రేకునాయక్, నాగేశ్వరరావునాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

సత్తెనపల్లి, ఆగస్టు 9 : ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా సత్తెనపల్లి టీడీపీ, జనసేనయువత ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్, టీడీపీ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి ఎలినేడి రామస్వామి, నాయకులు సయ్యద్ పెద కరిముల్లా, పూజల వెంకట కోటయ్య, నూర్ బాషా జానీ బాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం వద్ద పేదలకు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగరి మధుసూదనరావు, అప్పాపురపు నరేంద్ర, శ్రీనివాసరావు, సుబ్బారావు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి కలెక్టర్ అభినందన

మాచర్ల రూరల్, ఆగస్టు 9: మండలంలోని ఎత్తిపోతల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని ఏ.లావణ్య 10వ తరగతిలో 536 మార్కులు సాధించి జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో రెండో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా లావణ్యను శుక్రవారం నరసరావుపేటలో కలెక్టర్ అరుణ్‌కుమార్ అభినందించి జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గాభవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేస్కేల్ అమలు చేయాలి

● వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ బందగి సాహెబ్

ముప్పాళ్ళ, ఆగస్టు 9: వీఆర్ఏలకు తక్షణమే పేస్కేల్ అమలుచేసి ఉద్యోగోన్న తులు కల్పించాలని వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ బందగి సాహెబ్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ ఏలు నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా దందగి సాహెబ్ మాట్లాడుతూ తెలంగాణాలో మాదిరిగా మన రాష్ట్రంలోనూ వీఆర్ఏలకు పే స్కేల్‌ను అమలు చేయాలని, అర్హతగల వీఆర్ఏలకు వీఆర్వోలుగా ఉద్యోగోన్నతి కల్పించాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏల నైట్ వాచ్‌మెన్ విధులను రద్దు చేయాల న్నారు. సత్తెనపల్లి డివిజన్‌లోని అటెండర్, నైట్ వాచ్‌మెన్ పోస్టులను వీఆర్ఏ లతో భర్తీచేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ భవానీశంకర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘ నేతలు రమేష్, బుడే, సరిత, మాబూ సుభానీ, శివపార్వతి, జాలయ్య,నాగరాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వల్పకాలిక విత్తనాలతో అధిక దిగుబడులు

క్రోసూరు, ఆగస్టు 9 : మాగాణి రైతులు స్వల్ప కాలిక పంట విత్తనాలతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు, ఎక్కువ ఆదాయం సాధించ వచ్చునని మండల వ్యవసాయ అధికారి వీ.వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం విప్పర్లలో వరి విత్తనాల ఎంపిక పై రైతులకు ఆయన అవగాహన కల్పించారు. రైతులు ఇటీవల కాలంలో బీపీటీ 5204 రకం విత్తనాలతో నారు మళ్ళు వేశారన్నారు. ప్రస్తుతం నీటి సరఫరా ఎక్కువగా ఉండటంతో రైతులు జేజీఎల్ 384 రకం విత్తనం పట్ల మొగ్గు చూపుతున్నారని, ఈ రకం తెలంగాణా వాతవరణానికి ఎక్కువగా సరి పోతుందన్నారు. ఎక్కువ ఈరకం పై రైతులు ఆధార పడకుండా స్వల్ప కాలిక పంట విత్తనాల పై శ్రద్ధ చూపితే అధిక దిగుబడులు సాధించ వచ్చునని సూచించారు.

# కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న కేంద్రం ప్రభుత్వం

● సీపీఎం, ప్రజాసంఘాల నేతలు

● వివిధ ప్రాంతాల్లో క్విట్ కార్పొరేట్ పేర నిరసన



సత్తెనపల్లి బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద సీపీఎం నేతల నిరసన

సత్తెనపల్లి, ఆగస్టు 9 : కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని సీపీఎం నేతలు ఆరోపించారు. క్విట్ కార్పొరేట్ ఉద్యమంలో భాగంగా శుక్రవారం సీఐటీయూ, సీపీఎం నేతలు స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా నేతలు పలువురు మాట్లాడుతూ.. మూడవ సారి అధికారంలోకి వచ్చిన మోడీ కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో పెండాల మహేష్, రజిని, మల్లేశ్వరి, నరసింహారావు, వెంకట నారాయణ, తొరటి రాము పాల్గొన్నారు.

**ముప్పాళ్ళ:** స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద క్విట్ కార్పొరేట్ నినాదంతో సీఐటీయూ అఖిల భారత కిసాన్ సభ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహ రిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని సీపీఎం మండల కార్యదర్శి గుంటుపల్లి బాలకృష్ణ అన్నారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి, జాలయ్య, అమరలింగేశ్వరరావు, పఠాన్ సైదాఖాన్, ప్రభాకర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**పిడుగురాళ్ల :** క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో సీపీఎం నేతలు శుక్రవారం రైతులు, కార్మికులతో కలసి స్థానిక బ్యాంకు సెంటర్‌లో క్విట్ కార్పొరేట్ పేరిట నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి తెలగపల్లి శ్రీను, బత్తుల వెంకటేశ్వర్లు, దేవళ్ల భూలక్ష్మీ, పలువురు పాల్గొన్నారు.


ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11225 | 99854 01330 | 99854 01690 | 99854 77867




వితంతు పెన్షన్లపై అవగాహన కల్పిస్తున్న న్యాయాధికారి శ్రీనివాస కల్యాణ్

## వితంతు పెన్షన్లపై న్యాయ అవగాహన

మాచర్లటౌన్, ఆగస్టు 9: పట్టణంలోని స్వామి వివేకానంద ఆశ్రమంలో శుక్రవారం మండల న్యాయసేవా కమిటి ఆధ్వర్యంలో వితంతు పెన్షన్లపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాచర్ల జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి శ్రీనివాస కల్యాణ్ పెన్షన్ సమస్యల పరిష్కారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు జె శ్రీనివాసరావు, జీవీ ప్రసాద్, అనిల్‌కుమార్, మెట్టు గోవిందరెడ్డి పాల్గొన్నారు.

## మోసం చేసిన వ్యక్తికి జైలు.. జరిమానా

సత్తెనపల్లి, ఆగస్టు 9: స్పోర్ట్స్ కోటాలో ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తామని చెప్పి మోసం చేసిన కేసులో నిందితునికి సత్తెనపల్లి కోర్టులో న్యాయమూర్తి ఏడాది జైలు శిక్ష, రూ.10వేల అపరాధరుసుం విధిస్తూ శుక్రవారం తీర్పునిచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణానికి చెందిన పోలుసు ఆంజనేయులు కుమార్తెకు 2015లో ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తామని నరసరావుపేటలోని ప్రకాష్ నగర్‌కు చెందిన ఓర్సు వేణుగోపాల్, ఓర్సు శైలజలు ఆంజనేయులు వద్ద రూ.20లక్షల నగదు తీసుకున్నారు. సీటు ఇప్పించకపోవటంతో మోసపోయానని గ్రహించిన పోలుసు ఆంజనేయులు ఫిబ్రవరి 7, 2015న వేణుగోపాల్ దంపతులపై పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అప్పటి పోలీసులు ఓర్సు వేణుగోపాల్‌ను ఏ-1గా, అతని భార్య శైలజను ఏ-2గా నిర్ధయిస్తూ కేసు నమోదు చేసి విచారణచేపట్టారు. న్యాయస్థానంలో ఇద్దరిపై పట్టణ పోలీసులు చార్జ్‌షీటు దాఖలు చేశారు. సత్తెనపల్లి మొదటి అదనపు సివిల్ కోర్టులో విచారణ అనంతరం అదనపు సివిల్ జడ్జి పీ ప్రియదర్శిని శుక్రవారం కేసులో మొదటి నిందితుడైన ఓర్సు వేణుగోపాల్‌పై నేరం రుజువవ్వటంతో సంవత్సరం జైలు శిక్ష, రూ.10వేల అపరాధ రుసుం విధిస్తూ తీర్పునిచ్చారు. అపరాధరుసుం చెల్లించలేని పక్షంలో మరో ఆరు నెలలు అదనంగా జైలుశిక్ష వేయాలని తీర్పునిచ్చారు. ఈ కేసులో ఏపీపీ మురళీకృష్ణ ఫిర్యాది తరుపున వాదించారు.

## అన్ని ఎస్ఎంసీలు కూటమి కైవసం

బెల్లంకొండ, ఆగస్టు 9 : మండలంలోని పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీలను కూటమి ప్రభుత్వ అభ్యర్థులే కైవసం చేసుకున్నారని టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్ షరీఫ్ తెలిపారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ కార్యకర్తల సమావేశం ఆయన మాట్లాడుతూ.. అన్ని పాఠశాలల్లో నిర్వహించిన ఎస్ఎంసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవమైందన్నారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఎంసీ చైర్మన్‌లందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, గుంజా గంగారావు, సుభానీ, పీఎస్‌కే రసూల్, సర్పంచ్ జ్యోతి సముద్రం, బెల్లంకొండ జెడ్పీ పాఠశాల చైర్మన్ కొండవీటి రబ్బానీ, ఓర్సు ఆనంద్, గుడిసె కొండయ్య, సయ్యద్ జబ్బార్, మాజీ సర్పంచ్ జాన్, తెలుగు యువత నేత సలాం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆత్మీయునికి అశ్రుతాంజలి



కీ॥శే॥ కంకణంపాటి వీరయ్య గారు
దేచవరం గ్రామం, నకరికల్లు మండలం
మరణం : 27-07-2024

తెలుగుదేశం పార్టీలో అవిరళ కృషిచేసి
మా అందరి హృదయాలలో సుస్థిరస్థానం
ఏర్పరచుకున్న మాకు అత్యంత ఆత్మీయులు
శ్రీ కంకణంపాటి వీరయ్య గారికి
నివాళులు అర్పిస్తూ... వారి కుటుంబ సభ్యులకు
మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.

మీ
నాగోతు శౌరయ్య
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి
సత్తెనపల్లి నియోజకవర్గం



భాష్పాంజలి



మరణం : 27-07-2024

కీ॥శే॥ కంకణంపాటి వీరయ్య గారు
దేచవరం గ్రామం, నకరికల్లు మండలం

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకునిగా మంచికి మారుపేరుగా అందరి మనస్సులను ఆకట్టుకొని దైవసన్నిధి చేరిన కీ॥శే॥ కంకణంపాటి వీరయ్య గారికి అశ్రునయనాలతో నివాళులు అర్పిస్తున్నాము. మరియు వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

| | | |
|---|---|---|
| బోడపాటి రామారావు<br>దేచవరం | బోడపాటి హనుమంతరావు<br>దేచవరం | కందుల లక్ష్మారెడ్డి<br>దేచవరం |
| చిరుమామిళ్ళ నరేంద్ర<br>దేచవరం | గంగవరపు జయశంకర్<br>దేచవరం | కాంగర రవికుమార్<br>దేచవరం |
| బోడపాటి సైదులు<br>దేచవరం | గుట్టపల్లి ప్రసాద్<br>దేచవరం | గాడిపర్తి లక్ష్మీనారాయణ<br>దేచవరం |

# పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, కుటుంబ సభ్యులు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 9: తిరుమల శ్రీవారిని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఐదేళ్లలో రాష్ట్ర ప్రజల సమస్యలన్నీ పరిష్కారమై రాష్ట్రం అభివృద్ధి బాటలో నడిచేలా ఆశీర్వదించాలని వెంకటేశ్వరసామిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, ఇప్పటికే పెన్షన్లు పెంచి అందిస్తున్నామన్నారు. రికారుస్థాయిలో ఒకేసారి రూ.4వేలు ఇచ్చి చరిత్ర సృష్టించామన్నారు. మని, పేదల కడుపు నింపేలా అన్న క్యాంటీన్లు పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## ఎంఏఎం కళాశాలలో చెస్ టోర్నమెంట్

నరసరావుపేట రూరల్, ఆగస్టు 9: స్థానిక కేసనపల్లిలోని ఎంఏఎం కళాశాలల ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా పల్నాడు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ రాష్ట్ర చెస్ టోర్నమెంట్ ఈ నెల 11న ఎంఏఎం కళాశాలల ఆవరణలో నిర్వహించనున్నారు. కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు, నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ నెల్లూరి రమేష్, ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.సత్యనారాయణ మాట్లాడుతూ కార్యక్రమంను ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్, ఎంఏఎం కళాశాలలు, నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నరసరావుపేట వారి సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతితో పాటు సర్టిఫికెట్స్‌ను కూడా అందజేయడం జరుగుతుంద తెలిపారు. ఈ పోటీలు స్విస్ లీగ్ పద్ధతిలో జరుగుతాయని, పోటీల్లో పాల్గొనదలచినవారు ఎం.గోపీనాథ్ 9703049378, 9391339343 సంప్రదించాలని సూచించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. పోటీలకు ప్రవేశ రుసుము 500 రూపాయలు అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆసక్తి గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

రొంపిచర్ల, ఆగస్టు 9: మండలంలోని గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఏఈ కే రాంబాబు శుక్రవారం తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా నిలిపి వేయనున్నట్లు పేర్కొన్నారు. మూడో ఫేజ్ కరెంట్ శనివారం తెల్లవారు జామున 12గంటల నుంచి ఉదయం 9గంటల వరకు ఇస్తామని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## పెదరెడ్డిపాలెం వాగులో చెట్ల తొలగింపు



నరసరావుపేట మండలం పెదరెడ్డిపాలెంలో చెట్లను తొలగిస్తున్న ప్రొక్లెయిన్

పెదరెడ్డిపాలెం (నరసరావుపేట రూరల్), ఆగస్టు 9: మండలంలో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు పూర్తిస్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నరసరావుపేట మండలం పెదరెడ్డిపాలెం-ములకలూరు గ్రామాల మధ్యగల వాగుపై నిర్మించిన వంతెన పైనుంచి వర్షపునీరు ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం వరద ఉధృతి తగ్గడంతో వాగులో పేరుకుపోయిన చిల్లచెట్లను, గ్రామంలోని ప్రధాన వీధులు, రహదారి వెంబడి చెట్లను గ్రామ సర్పంచ్ ఇండ్లమూరి రామారావు ఆధ్వర్యంలో ప్రొక్లెయిన్ ద్వారా తొలగించారు. కార్యక్రమంలో అబ్బూరి శ్రీనివాసరావు, సూదుల గుంట్ల బ్రహ్మయ్య, వజ్జా రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దారి దోపిడీ కేసులో నిందితుల అరెస్టు

నరసరావుపేట రూరల్, ఆగస్టు 9: నాలుగు రోజుల క్రితం జరిగిన దారి దోపిడీ కేసును నరసరావుపేట రూరల్ పోలీసులు ఛేదించారు. నరసరావుపేట రూరల్ సీఐ రామకృష్ణ మాట్లాడుతూ జొన్నలగడ్డ గ్రామ శివారులో తిరుమల ఇంజినీరింగ్ కాలేజ్ దగ్గర రాత్రి సమయంలో ఆటో, మోటార్ సైకిల్‌పై వచ్చేవారిని ఆపి వారి వద్ద నుంచి డబ్బులు, సెల్‌ఫోన్ లాక్కొని వెళ్ళిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు మరో నిందితుడు సాయిని అరెస్టు చేయాల్సి ఉందన్నారు.

## విద్యార్థులకు పోషకాలున్న ఆహారాన్ని అందించాలి

● డిప్యూటీ వైద్యాధికారి హనుమకుమార్



వేల్పూరులో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ వైద్యాధికారి హనుమకుమార్

వేల్పూరు (శావల్యాపురం) ఆగస్టు 9: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎండీఎం ఆపరేటర్‌లు నాణ్యత, పోషకాలున్న ఆహారాన్ని అందించాలని పల్నాడు జిల్లా డిప్యూటీ వైద్యాధికారి హనుమకుమార్ అన్నారు. మండలంలోని వేల్పూరులో జరుగుతున్న 104 వైద్యశిబిరాన్ని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. గ్రామాలలో గర్భిణులు, బాలింతలకు ఉన్నతమైన వైద్యసేవలను అందించాలని వైద్యాధికారి రావిపూడి రమ్యకు సూచించారు. అనంతరం ప్రక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఆయనతో హెచ్‌ఎం ఎలిజబెత్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

### పాఠశాలలో ప్రత్యేక అధికారి తనిఖీ

నాదెండ్ల, ఆగస్టు 9: మండలంలోని రాజీవ్‌గాంధీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలను జిల్లా మత్స్యశాఖ అధికారి, ప్రత్యేక అధికారి సంజీవరావు శుక్రవారం తనిఖీచేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని రుచి చూడటంతో పాటు విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. ఆయనతో పాటు ఎంపీడీవో జాకీర్ హుస్సేన్, ఎంఈవో-2 కృష్ణారెడ్డి ఉన్నారు.

### దివ్యాంగుల హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సు

నరసరావుపేట లీగల్, ఆగస్టు 9: రాష్ట్ర జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు ఈ నెల 8 9 తేదీల్లో పట్టణంలోని పలుచోట్ల దివ్యాంగుల హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో నిర్వహించిన సదస్సులో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ 13వ వాదనపు జిల్లా న్యాయాధికారి ఎన్ సత్యశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కాగా ఇదే అంశంపై పట్టణంలోని పాతూరులోని భవిత సెంటర్లో కూడా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, డాక్టర్ శ్రీని వాస్త తదితరులు పాల్గొన్నారు

### వితంతువుల పింఛన్లపై న్యాయ విజ్ఞాన సదస్సు

నరసరావుపేట లీగల్, ఆగస్టు 9: రాష్ట్ర జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో వితంతు పెన్షన్లపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు ముఖ్య అతిథిగా మొదట అదనపు జూనియర్ సివిల్ అధికారి టి ప్రవళిక, ఎంపీడీవో రెవెన్యూ సిబ్బంది పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### లూథరన్ పాఠశాలలో అన్నదానం

నరసరావుపేట టౌన్, ఆగస్టు 9: నరసరావుపేట పట్టణంలో శుక్రవారం సినీనటుడు మహేష్‌బాబు జన్మదినవేడుకలు టౌన్ వైడ్ సూపర్‌స్టార్ కృష్ణ, మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షుడు ఎండీ ఫారూఖ్‌బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో గల లూథరన్ అంధుల పాఠశాలలో రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

### వరి వంగడాలపై రైతులకు అవగాహన

రొంపిచర్ల, ఆగస్టు 9: మండలంలోని మాచవరంలో వరి వంగడాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. లాంఫాం శాస్త్రవేత్తలు సాంబశివరావు, అమరజ్యోతి, డాట్ శాస్త్రవేత్త వెంకటరామయ్యలు సమావేశంలో పాల్గొన్నారు. ఏజీఎల్ వరి వంగడాలకు బదులు ప్రత్యామ్నాయంగా వేరే వంగడాలను వేయాలని కోరారు. జేజీఎల్ కంటే వ్యవసాయశాఖ సూచిస్తున్న వంగడాలు తెగుళ్ళను తట్టుకొని అధిక దిగుబడిని ఇస్తాయని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఈ మస్తానమ్మ, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## ప్రత్యేక నిధులతో తండాలకు రోడ్లు

● గిరిజన, ఎస్సీలకు నెలలో ఒకరోజు ప్రత్యేకంగా గ్రీవెన్స్

● కలెక్టర్ అరుణబాబు



గిరిజనులకు పట్టాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ అరుణబాబు తదితరులు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 9: ప్రత్యేక నిధుల ద్వారా తండాలకు రోడ్ల నిర్మాణానికి, నెలలో ఒకరోజు ప్రత్యేకంగా గిరిజన, ఎస్సీలకు గ్రీవెన్స్ డే నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పీ అరుణబాబు వెల్లడించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని గుర్రం జాషువా సమావేశ మందిరంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ నిర్వహించింది. సేవాలాల్ మహరాజ్, ఏకలవ్య, వెన్నెలకంటి రాఘవయ్య డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పీ అరుణబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న డీఎస్సీ పరీక్ష రాసే 150మంది గిరిజన విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 1.44 లక్షల మంది గిరిజనులు ఉన్నారని, అది ఇప్పుడు 1.60 లక్షలు ఉండవచ్చునని చెప్పారు. జిల్లాలో 11 గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలో 2377 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలో 1107 మంది, మూడు గిరిజన కాలేజీ వసతి గృహాలలో 239మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు. జిల్లాలో వెల్దుర్తి, మాచర్ల, మాచవరం, బొల్లాపల్లిలో ఎక్కువ గిరిజనులు ఉన్నారని అన్నారు. కొన్ని గిరిజన పాఠశాలలో ప్రహరీ, మరుగుదొడ్లు లేవని, వాటి నిర్మాణానికి యాక్షన్ ప్లాన్ రూపొందించి పంపడం జరుగుతుందన్నారు. 134మందికి సుమారు 160 ఎకరాలు ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలు అందజేశారు. పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన ఈశ్వరనాయక్, వెన్నెలబాయి, అభిషేక్ నాయక్, లావణ్యలకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌వో కే వినాయకం, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి లోతేటి వరలక్ష్మి, జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, కోటానాయక్, శ్రీనునాయక్, రాంబాబునాయక్, కృష్ణానాయక్, హీరాలాల్ నాయక్ పాల్గొన్నారు.

### సీతారామపురం తండాలో ఆకస్మిక తనిఖీ

బొల్లాపల్లి, ఆగస్టు 9: మండలంలోని సీతారామపురం తండాను ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ పీ అరుణ్ బాబు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తండా వాసులతో ముఖాముఖి నిర్వహించి గ్రామంలో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## అనధికార లే అవుట్‌లపై ఉక్కుపాదం

ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, ఆగస్టు 9: చిలకలూరిపేట ప్రాంతంలో అనధికార లే అవుట్‌లు ఎక్కడా ఉండటానికి వీల్లేదని, అటువంటి లే అవుట్‌లపై ఉక్కుపాదం మోపుతామని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం హెచ్చరించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో ఆయన పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, శానిటరీ విభాగాల అధికారులతో పలు అంశాలపై చర్చించి దిశా, నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇటువంటి లే అవుట్‌లతో అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ఐదు సంవత్సరాల్లో చిలకలూరిపేటలో అధికారికంగా ఒక్క లే అవుట్ కూడా లేదన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో అన్ని లే అవుట్‌లు అనధికార లే అవుట్‌లేనని తెలిపారు. వీటిని కొనుగోలు చేసిన వారు ఎప్పటికీ అక్కడ గృహాలు నిర్మించుకోలేరన్నారు. అక్కడకు వెళ్ళేందుకు సరైన రహదారులు కూడా ఉండటం లేదన్నారు. అధికారికంగా ఎన్ని లే అవుట్‌లు పెట్టుకున్నా అభ్యంతరం లేదన్నారు. వాటికి చక్కని రహదారులు ఉండాలని కోరారు. అనధికార లే అవుట్‌ల కారణంగా పట్టణాభివృద్ధికి అవకాశం లేకుండా పోతున్నదని తెలిపారు. వ్యవసాయ భూమి 12సెంట్ల పైబడితేనే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా చిలకలూరిపేటలో రెండు మూడు సెంట్లు కూడా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర మంత్రి వర్గం 22ఏ జాబితాలోని భూముల రిజిస్ట్రేషన్‌లను నిలిపివేసినా, అక్రమ లే అవుట్‌లపై కఠిన చర్యలు తీసుకుంటున్నా వైసీపీ వారు ప్రజా ప్రతినిధులను లక్ష్యంగా చేసుకొని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ విషయంలో ఎవ్వరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. పట్టణంలోని వివిధ సచివాలయాల పరిధిలో పలు సమస్యలను కమిషనర్ తమ దృష్టికి తీసుకువచ్చారని, వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు. శానిటేషన్ నిర్వహణలో ఫిర్యాదులు రావటానికి వీల్లేదన్నారు. అలాగే వీధి దీపాల విషయంలో కూడా ఫిర్యాదులు లేకుండా చూడాలని కోరారు. దోమల సమస్య తగ్గించేందుకై ఫాగింగ్ చేయాలన్నారు. ఎప్పటికప్పుడు రహదారులను శుభ్రం చేయాలని కోరారు. పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా దుకాణదారులు వ్యవహరించాలని కోరారు. అనధికార కుళాయిల విషయంలో చర్యలు అవసరమని సూచించారు. పొరుగుసేవల సిబ్బంది ఎవరు పనిచేయకపోయినా తొలగించే హక్కు అధికారులకు కల్పిస్తున్నామన్నారు. ప్రతిరోజు ఉదయం 10గంటల లోగా ఆయా సచివాలయాల పరిధిలో చెత్త లేకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు.

## వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్న కార్పొరేట్లను తరిమికొట్టాలంటూ రైతు సంఘం నిరసన



పోస్టల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ఏపూరి గోపాలరావు, కాసా రాంబాబు తదితరులు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 9: వ్యవసాయరంగాన్ని దెబ్బతీస్తున్న కార్పొరేట్లను తరిమికొట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు అన్నారు. శుక్రవారం రైతు సంఘాల, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో క్విట్ కార్పొరేట్ నినాదంతో నరసరావుపేట పట్టణంలోని ప్రధాన పోస్టల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల్లోకి ఆదానీ, అంబానీ తదితర కార్పొరేట్ కంపెనీలు విత్తన, పురుగుమందు వ్యాపారాన్ని హస్తగతం చేసుకొని రైతన్న నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. సమృద్ధిగా ఉన్న పాడి పరిశ్రమను అమూల్ సంస్థకు అప్పజెప్పాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తుందని, దీనివల్ల మొత్తం పాడిపరిశ్రమ అతలాకుతలం అవుతుందన్నారు. రైతుల రుణాలు మాఫీచేస్తే ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందని చెప్పే పాలకులు కార్పొరేట్ కంపెనీలకు రూ.14.50లక్షల ఎందుకు రద్దుచేశారని ప్రశ్నించారు. పంటలు కొనుగోలు నుంచి విరమించుకొని, వ్యవసాయ అనుబంధ రంగాలకు బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తున్నారని, విద్యుత్ ఉత్పత్తి, రవాణా పంపిణీ సంస్థలను ఆదానీ కంపెనీలకు అప్పగించేందుకు చట్ట సవరణ చేసిన కేంద్రం రైతుల ప్రయోజనాలు ఎలా కాపాడుతుందన్నారు. ఈరోజు వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించాలనే కేంద్ర నిర్ణయం వల్ల వ్యవసాయరంగం మరింత సంక్షోభంలోకి జారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయరంగాన్ని కాపాడుకోవడానికి స్వామినాథన్ సిఫార్సుల మేరకు మద్దతు ధరల చట్టం చేయాలని, కేరళ తరహా రుణ విమోచన చట్టాన్ని చేసి రైతులను ఆదుకోవాని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ కార్మికులు ఏళ్ల తరబడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేస్తుండటం వల్ల కార్మికవర్గం మరోసారి బానిసలుగా మారిపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కామినేని రామారావు, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షురాలు డీ శివకుమారి, ఎల్‌ఐసీ ఏజెంట్స్ యూనియన్ నాయకుడు నబీ బాజీ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో షేక్ సిలార్, కోంద్రు ఆంజనేయులు, వైదన వెంకట్, షేక్ మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

### దిష్టిబొమ్మ దహనం



కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మను దహనం చేస్తున్నఅఖిల భారత్ కిసాన్ మహాసభ కార్మిక సంఘం

వినుకొండ టౌన్, ఆగస్టు 9: కేంద్రం రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ అఖిల భారత్ కిసాన్ మహాసభ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని శివయ్య స్థూపం సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు తోట ఆంజనేయులు మాట్లాడుతూ దేశ సంపదను లూటీచేస్తున్న కార్పొరేట్ సంస్థలను దేశం నుంచి బహిష్కరించాలని, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ కార్పొరేట్ సంస్థలైన అంబానీ, అదానీ సోదరులతో పాటు అనీల్ అగర్వాల్ మున్నకు లబ్ధి చేకూర్చుతున్నారని తెలిపారు. వారి విధానాలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, పేద ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారని, కార్పొరేట్ కంపెనీలకు 30శాతం మేరకు పన్నులు తగ్గించడం మూలంగా దేశానికి సుమారు 45లక్షల కోట్ల ఆదాయం తగ్గుతుందని తెలిపారు, దేశ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం అయిందన్నారు. ఇప్పటికైనా సోమనాథ్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, కేరళ తరహా రైతు విమోచన చట్టాన్ని తీసుకురావాలని, కార్మికుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రపంచ బ్యాంక్ విధానాలకు వ్యతిరేకంగా ఈరోజు దేశవ్యాప్తంగా అనేక రూపాల్లో ఆందోళనలు కొనసాగించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఫిరోజ్, వెంకటేశ్వర్లు, భాస్కర్, దుర్గా ప్రసాద్, ప్రసాద్, లింగాచారి, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## దూర విద్యా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● విద్యాపీఠం రాష్ట్ర కో-ఆర్డినేటర్ అక్బర్‌ఆలీ

యడ్లపాడు, ఆగస్టు 9: ఆంధ్రపదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దూరవిద్యా కేంద్రాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విద్యాపీఠం రాష్ట్ర కో-ఆర్డినేటర్ అక్బర్‌ఆలీ అన్నారు. మండలంలోని జగ్గాపురం జడ్పీ హైస్కూల్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన దూరవిద్యా కేంద్రాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులు, ఫైనల్ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించని విద్యార్థులు దూరవిద్య ద్వారా చదువు కొనసాగించవచ్చన్నారు. ఈ నెల 27వ తేదీలోగా దరఖాస్తులు అందజేయాలన్నారు. అపరాధ రుసుంతో వచ్చేనెల 4వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునారు. అనంతరం దూర విద్యకు సంబంధించిన గోడపత్రికలను ఉపాధ్యాయులతో కలసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యాపీఠం అధికారి హుస్సేన్, ఎంఈవోలు నాగరత్నం, అరుణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సమాచారం అడిగే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది: ఏవో

నాదెండ్ల, ఆగస్టు 9: సమాచారం అడిగే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని వ్యవసాయ అధికారి ఏ హరిప్రసాదు అన్నారు. నాదెండ్ల గ్రామంలో సమాచార హక్కు చట్టం 2005పై రైతులకు, వ్యవసాయ సహాయకులకు, ఉద్యాన సహాయకులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖలో అధికార యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం ఈ సమాచార హక్కు చట్టాన్ని కల్పించారన్నారు. సమాచారం కోరిన 30 రోజుల్లోనే దరఖాస్తు దారునికి డాక్యుమెంట్‌తో కూడిన సమాచారం ఇవ్వవచ్చన్నారు.

### 76 పాఠశాలల్లో మేనేజ్ మెంట్ కమిటీలు ఏకగ్రీవం.

వినుకొండ, ఆగస్టు 9: వినుకొండ పట్టణం, మండల పరిధిలోని మొత్తం 76 పాఠశాలలకు మేనేజ్‌మెంట్ కమిటీలను గురువారం ఎంపిక చేసినట్లు ఎంఈవో జ్యూహుల్లా శుక్రవారం తెలిపారు. 56 ప్రాథమిక పాఠశాలలు. 5 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు, 15 హైస్కూల్స్‌లో మొత్తం 76 పాఠశాలలకు విద్యార్థుల తల్లిదండ్రులు కమిటీ నాయకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఘనంగా తొలి శ్రావణ శుక్రవారం పూజలు



ప్రత్యేక అలంకరణలో లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారు

శావల్యాపురం, ఆగస్టు 9: మండలంలోని కారుమంచి, మతుకుమల్లి, బొందిలిపాలెం, శావల్యాపురం, పోట్లూరు, గంటవారిపాలెం, వేల్పూరు తదితర గ్రామాల్లో తొలి శ్రావణ శుక్రవారం పూజా కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పోట్లూరు పంచాయతీ పరిధిలోని అద్దంకి బ్రాంచ్ కెనాల్ వద్దనున్న గోపయ్య సమేత శ్రీలక్ష్మీ తిరుపతమ్మ దేవాలయంలో ధర్మకర్త గోనుగుంట్ల వెంకట్రావు ఆధ్వర్యంలో తొలిశ్రావణ శుక్రవారం పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు పులిహోర, దద్దోజనం, చక్రపొంగలి ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం దేవాలయాలలో భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహించారు.

### పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తా: సర్పంచ్ అంజమ్మ

ఈపూరు,ఆగస్టు9: పంచాయతీ అభివృద్ధికి నిరంతరం కష్టపడతానని నూతన సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన గుంటుపల్లి అంజమ్మ అన్నారు. మండలంలోని చిట్టాపురం సర్పంచ్ నందిగం నిర్మలాదేవి సెలవు పెట్టడంతో ఉపసర్పంచ్ అంజమ్మకు సర్పంచ్ బాధ్యతలు అప్పగించారు. అంజమ్మతో ఎంపీడీవో ఏవీ రంగనాయకులు సర్పంచ్‌గా ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికారప్రతినిధి రాపర్ల జగ్గారావు, మండలపార్టీ అధ్యక్షుడు తిరుమలశెట్టి బాలయ్య, వడ్లమూడి రాఘవయ్య,నందిగం అక్కారావు తదితరులు పాల్గొన్నారు.

### వినుకొండలో పూడిక తీత పనులు ప్రారంభం

వినుకొండ టౌన్, ఆగస్టు 9: పట్టణంలోని ప్రధాన కాలువల్లో పూడికతీత పనులను మున్సిపల్ అధికారులు శుక్రవారం చేపట్టారు. ఆర్టీసీ రోడ్డులోని కాలవలో పూడిక తీత పనులను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కమిషనర్ కృష్ణవేణి, డీఈ వెంకయ్య, ఏఈ చంద్రశేఖర్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రః 99854 11226, 99854 11220
99852 07026

## దూర విద్య అడ్మిషన్‌ల స్పెషల్ డ్రైవ్ ప్రారంభం

చిలకలూరిపేట, ఆగస్టు 9: రాష్ట్ర సార్వత్రిక విద్యా పీఠం (దూర విద్య) ద్వారా 10వ తరగతి, ఇంటర్ అడ్మిషన్‌ల స్పెషల్ డ్రైవ్‌ను శుక్రవారం స్థానిక ఎంఈవో కార్యాలయంలో ప్రారంభించారు. దూర విద్య రాష్ట్ర కో-ఆర్డినేటర్ షేక్ అక్బర్ అలీ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ దూర విద్య 10వ తరగతిలో చేరటానికి 14 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలని, ఇంటర్‌లో చేరటానికి 15 సంవత్సరాలు వయస్సు నిండి 10వ తరగతి పాసై ఉండాలని తెలిపారు. చదువు మధ్యలో ఆపివేసిన వారు ఈ కోర్సుల్లో చేరే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంఈవో-2 రత్నకళ మాట్లాడుతూ అర్హత గల అభ్యర్థులు అపరాధ రుసుం లేకుండా ఈ నెల 27వ తేదీలోపు అడ్మిషన్లు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంఈవో కే లక్ష్మి, ఆర్‌వీఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు యు. వెంకటేశ్వరరావు, మోడరన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి ఐ స్వాతి

### జాలయ్య కాలనీలో వైద్య శిబిరం

చిలకలూరిపేట, ఆగస్టు 9: పట్టణంలోని జాలయ్య కాలనీలో శుక్రవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఐ స్వాతి పాల్గొని ప్రజలు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కాలనీ డాక్టర్ నాగలక్ష్మి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగునీరుగా వాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐ సుమన్, న్యాయవాదులు ప్రసాదు, భాను ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

### నిందితుడికి మూడు నెలల జైలు

చిలకలూరిపేట, ఆగస్టు 9: ప్రేమిస్తున్నానని, పెళ్ళి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి మోసం చేసిన యువకుడికి మూడు నెలలు జైలు శిక్ష విధించినట్టు చిలకలూరిపేట రూరల్ పోలీసులు శుక్రవారం తెలిపారు. పట్టణంలోని ఆదిఆంధ్రా కాలనీకి చెందిన బండారు రవి కుమార్ మండలంలోని పోతవరం గ్రామానికి చెందిన ఒక బాలికను ప్రేమిస్తున్నానని, పెళ్ళి చేసుకుంటానని మోసం చేశాడని తెలిపారు. మాయమాటలు చెప్పి గుంటూరుకు తీసుకు వెళ్ళాడని పేర్కొన్నారు. ఈ బాలిక తల్లిదండ్రులకు ఆ విషయాన్ని తెలపటంతో రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత కొద్ది సంవత్సరాలుగా జరిగిన విచారణ అనంతరం శుక్రవారం ఈ కేసులో తీర్పు వెలువడిందని పోలీసులు తెలిపారు. రవికుమార్‌కు మూడు నెలలు జైలు శిక్ష విధించారని తెలిపారు. ఆ కేసును జువైనల్ జస్టిస్ బోర్డు జడ్జి నవ్యశ్రీ విచారించగా ఏపీపీ కుమార్ వాదనలు వినిపించారు.

### చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి: నడికట్టు రామిరెడ్డి



విద్యార్థులకు క్రీడా దుస్తులు అందిస్తున్న నడికట్టు రామిరెడ్డి

నాదెండ్ల, ఆగస్టు 9: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని గోల్కొండ గ్రూపు సంస్థల అధినేత నడికట్టు రామిరెడ్డి అన్నారు. చిరుమామిళ్ళ గ్రామంలోని ఏపీ మోడల్ పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థులకు యన్నం రవీంద్రారెడ్డి, దుగ్గెంపూడి వేమారెడ్డిలు అందించిన క్రీడా దుస్తులను రామిరెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు ఉద్యోగాల్లో కూడా రిజర్వేషన్ ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఝాన్సీవాణి, వైస్ ప్రిన్సిపల్ ప్రసన్న కుమార్, పీడీ హనుమంతరావు, డీ అప్పిరెడ్డి, యన్నం శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్రీడా సాంస్కృతిక పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈవో కే లక్ష్మి

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో క్రీడా, సాంస్కృతిక వేడుకలు

చిలకలూరిపేట, ఆగస్టు 9: క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహద పడతాయని, శుక్రవారం చిలకలూరిపేట ఎంఈవో కే లక్ష్మి తెలిపారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక సాధినేని చౌదరయ్య స్కూల్‌లో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రీడా, సాంస్కృతిక వేడుకలను ఆమె ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో భాగంగా తొలిరోజున వాలీబాల్, త్రోబాల్ పోటీలు జరిగాయి. 40జట్లు పాల్గొన్నాయి. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాసర్‌జీ, ఇన్‌చార్జ్ భగత్‌సింగ్, మేకపోతుల నాగేశ్వరరావు, తలానీ, డాపీ, సీపీఐ కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ పాల్గొన్నారు. పీఈటీలు షేక్ ఖాదర్ మస్తాన్, రాజు, నాగరాజు, మనోహర్, ఆనంద్, సలోమి, అస్మిత్‌లు పర్యవేక్షించారు.

### వైభవంగా పసుమర్రులో వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ

చిలకలూరిపేట, ఆగస్టు 9: మండలంలోని పసుమర్రులో శుక్రవారం పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠాధిపతి వారి జ్యేష్ఠ కుమారుడు వెంకటాద్రిస్వాములు, ఈశ్వరీదేవి మఠాధిపతులు వీర శివకుమార స్వాముల వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు, గ్రామ ప్రముఖులు మద్ది వెంకటేశ్వరరావు, లలిత దంపతులు పాల్గొన్నారు. ట్రస్టీలు గొట్టిపాటి కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, శేషుల ఆధ్వర్యంలో 15వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

### రూరల్ ఎస్ఐగా అనీల్ కుమార్



చిలకలూరిపేట, ఆగస్టు 9: చిలకలూరిపేట రూరల్ ఎస్ఐగా జీ అనీల్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన పల్నాడు జిల్లా స్పెషల్ బ్రాంచ్ నుంచి బదిలీపై వచ్చారు.

### నేడు పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేత

చిలకలూరిపేట, ఆగస్టు 9: నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ లైన్‌ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు విద్యుత్ శాఖ డీఈఈ ఆర్ అశోక్‌కుమార్ శుక్రవారం తెలిపారు. పట్టణ-1 పరిధిలో కేబీ రోడ్డు, కోర్టు ప్రాంతం, గాంధీపేట, ఆర్‌కే హాస్పటల్ ఏరియా, పట్టణం-2 పరిధిలో నరసరావుపేట సెంటర్, పండరీపురం, గుంటూరు రోడ్డు, సంజీవనగర్, చెరువు రోడ్డు, మండలంలోని బొప్పూడి, పసుమర్రు, మురికిపూడి గ్రామాల్లో సరఫరా నిలిపి వేస్తారని తెలిపారు. సాతులూరు సబ్ స్టేషన్ పరిధిలో సాతులూరు, చందవరం, పొనుగుపాడు, దొండపాడు, డెయిరీ ఇండస్ట్రీస్, పరిశ్రమల ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తారన్నారు.

### యాచకులకు భోజనం ప్యాకెట్లు అందజేత

చిలకలూరిపేట, ఆగస్టు 9: స్థానిక కళా మందిర్ సెంటర్‌లో మహేష్ యువత హెల్పింగ్ పీపుల్స్ సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో రిక్షా కార్మికులకు, యాచకులకు శుక్రవారం భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. సినీ నటుడు మహేష్ బాబు 49వ పుట్టిన రోజును పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాబూరావు, నాసర్‌వలి, నాసర్ అహమ్మద్, నసీరుద్దీన్, ఖాశి, మాబూ సుభానీ, అడపా మురళి తదితరులు పాల్గొన్నారు.